తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

RNI NO.APTEL / 2013 /50370





# జనంసాక్షి


www.janamsakshi.org

గురువారం 15.08.2024 | సంపుటి : 11 సంచిక : 36 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# భారతదేశ స్వాతంత్ర్యం అమరవీరుల ఆత్మబలిదానం



ఎఱ్ఱ ఎఱ్ఱని రక్తాన్ని చిందించి స్వరాజ్యం కోసం పోరాడి, భారతదేశాన్ని గెలిపించి, దేశ స్వతంత్రం పోరాటంలో అమరులైన వీరులను వారి త్యాగాలను స్మరించుకుందాం. బందీ ఖానాలలో బాధింపబడి నేడు భారత దేశ ప్రజలు అనుభవించే స్వతంత్రం కోసం ఆత్మబలిదానం చేసిన ఎందరో అమరవీరులు. ఝాన్సీ లక్ష్మీబాయి, మంగళ్ పాండే, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, లాలాజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వంటి వారు దేశభక్తి జ్వాలలను రగిలించి, విదేశీ పాలకులను తరిమికొట్టి. త్రివర్ణ పతాకం ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించి భారతదేశం భవిష్యత్తు తరాలవారికి స్వేచ్ఛ వాయువులను ఇచ్చిన అమరవీరులకు స్వతంత్రం మహోత్సవ సెల్యూట్ చేద్దాం. 15వ ఆగస్టు, భారతదేశానికి స్వర్ణా అక్షరాలతో నిలిచే తేదీ. బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది, స్వతంత్ర దేశంగా అవతరించిన రోజు. ఈ స్వాతంత్రం సులభంగా లభించలేదు. దేశభక్తితో నిండిన కోట్లాది మంది వీరుల ఆత్మబలిదానం ఫలితంగానే ఈ స్వర్ణదినం వచ్చింది. బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఆక్రమించి, దోపిడీ చేయడం ప్రారంభించినప్పటి నుండి స్వాతంత్రం కోసం పోరాటం మొదలైంది. 1857లో మొదటి స్వాతంత్ర సంగ్రామం జరిగింది. అయితే, బ్రిటిష్ సైన్యం దీన్ని అణచివేసింది. ఆ తర్వాత, 1905లో బంగ్లాదేశ్ విభజనను నిరసిస్తూ స్వదేశీ ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమంలో స్వదేశీ వస్తువులను ఉపయోగించి విదేశీ వస్తువులను బహిష్కరణ చేయడం జరిగింది. మహాత్మా గాంధీ, బాల గంగాధర్ తిలక్, సుభాష్ చంద్ర బోస్ వంటి నాయకులు భారతీయులను ఐక్యతను ఏకత్వాన్ని కలిగించి, స్వాతంత్రం కోసం పోరాడేలా చేశారు. మహాత్మా గాంధీ తన సత్యాగ్రహం ద్వారా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. అహింసా మార్గంలో పోరాడడం ద్వారా భారతీయుల మనస్సులను గెలుచుకున్నారు. 1930లోఉప్పు సత్యాగ్రహం, భారతదేశంలో అనేక నినాదాలు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించాయి. స్వరాజ్యం నా జన్మ హక్కు, ఇంక్విల్ లాబ్ జిందాబాద్, సత్యాగ్రహ 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో డు ఆర్ డై వంటి నినాదాలు దీర్ఘకాలిక పోరాటానికి స్ఫూర్తినిచ్చాయి. ఆతర్వాత, 1947 ఆగస్టు 15న భారతదేశం స్వతంత్ర దేశమైంది. కానీ, విభజన అనే విషాద సంఘటన దేశ ప్రజలలో అత్యంత విషాదాన్ని సృష్టించింది. భారతదేశం రెండు దేశాలుగా విడిపోయింది. స్వాతంత్రం అనేది ప్రతి భారతీయుడికీ అత్యంత ముఖ్యమైనది. స్వాతంత్రం లేకుండా, మనం మన జీవితాలను మన ఇష్టం వచ్చినట్లు జీవించలేము. స్వాతంత్రం కోసం పోరాడిన వీరులను గౌరవించడం, మన కర్తవ్యం. 15వ ఆగస్టు మనకు స్వాతంత్రం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మన స్వాతంత్రాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. భవిష్యత్తు తరాల కోసం మన దేశాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలి. అన్ని వర్గాల ప్రజలు ఏకమై బ్రిటిష్ రాజ్యాన్ని ఓడించి స్వతంత్రం తీసుకు వచ్చిన తర్వాత భారతదేశ అభివృద్ధి పదంలో దూసుకుపోవటానికి దేశ పౌరులందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీరుల త్యాగాలను మరవకుండా దేశపై అభిమానంతో జీవిద్దాం భరతమాతకి జై అని అందరం కలిసి మన భవిష్యత్తును నిర్మించుకుందాం. గాంధీజీ మార్గంలో నడుద్దాం సుభాష్ చంద్రబోస్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం, రణరంగంలో ప్రాణ త్యాగం చేసిన లక్ష్మీబాయిల సింహంలా గర్జిద్దాం, భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ల దేశం కోసం దేశ అభివృద్ధి కోసం పోరాటం చేద్దాం. స్వాతంత్ర భారతదేశానికి సెల్యూట్ చేద్దాం

**(ఆగస్టు 15 భారతదేశ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా)**



**పూసపాటి వేదాద్రి**
**కవి, సాహితీ విశ్లేషకులు**
**9912197694**

# నిజాయితీపరులకు భయమెందుకు?




నిజాయితీ పరులకు భయం ఎందుకు? దేశంలో ఇప్పుడు డర్నా మత్, డరేంగే నహీ,(భయపడవద్దు, భయ పడేది లేదు) అంటూ కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పీడిత, తాడిత ప్రజల వైపు నిలబడి పోరాడుతున్నది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా ఇప్పుడు ఇండియా కూటమికి మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, ఇతర పార్టీ లకు చెందిన ఎంపీలు, ముఖ్యంగా మహిళా ఎంపీలు ఇండియా కూటమికి ఎస్సెట్ అయ్యారు. వక్ఫ్‌బోర్డ్ విషయంలో విపక్షాలు ఈల్డ్ కాలేదు. అటు అగ్నివిర్ పథకంలో నాలుగేండ్ల సైనికుల నియామకాల విషయంలోనూ మార్చాలని, మునుపటి లా వారికి పెన్షన్ సహా అన్ని సౌకర్యాలు, సర్వీస్ కల్పించాలని విపక్షాలు కోరుతున్నాయి. తాజాగా గౌతమ్ అదాని వ్యాపారం లో సెబీ చీఫ్ మాదవి బుచ్ ప్రైవేట్ పెట్టుబడులు, ఆమె భర్త వ్యవహారం మీద ఇండెన్బెర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ లో వెలుగులోకి వచ్చిన పలు మనీ లాండరింగ్ లాంటి ఆరోపణల మీద జేపీసీ ని ఏర్పాటు చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గతంలోనూ అదాని మీద వచ్చిన ఆరోపణలు అన్ని వట్టివే అని క్లీన్ చిట్ ఇచ్చేసిన పరిస్థితి, కాని ఇప్పుడు పరిస్థితి అలా లేదు! ఈ సారి హిండెన్ బెర్గ్ రిపోర్ట్ లో సాక్ష్యాలు పక్కాగా ఉన్నాయి అంటున్నారు. దేశంలో పెరిగిన నిరుద్యోగం, కుటుంబాలలో అశాంతిని రేకెస్తున్నది. 30 ఏండ్లలో ఎన్నడూ లేనంత అసమానతలు పెరిగిపోయాయి. కార్పొరేట్ ల వెంట పాలకులు అంటకా గుతున్నారు. రైతుల ఆత్మహత్యలు తగ్గలేదు. ప్రకృతి వైపరిత్యాలు, కాలుష్యం పెరిగింది. రైతులకు గిట్టుబాటు ధర లేదు.

## మహిళలకు రక్షణ కరువు!

భేటీ బచావో! భేటీ పడావో! వట్టి ముచ్చట అయ్యింది. మహిళకు రక్షణ లేదు. రక్షణ కరువు అయ్యింది. ప్రభుత్వ రంగం నిర్వీర్యం అయిపోయింది. ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ లకు అమ్మేస్తున్నారు. వేలాది ప్రైవేట్ కంపెనీలు మూతపడి కోట్ల మంది రోడ్ల మీదికి వచ్చారు. ఈ నేపథ్యం లో విపక్షం, ముఖ్యంగా ప్రజల పట్ల గౌరవం, సమస్యల పరిష్కారం పట్ల అవగాహన, ఒక అంకిత భావం ఉన్న రాహుల్ గాంధీ లాంటి నేతకు ప్రతిపక్ష నేత హోదా లభించడం వల్ల, దీనికి తోడు ఈసారి బీజేపీ కి పార్లమెంట్ లో పూర్తి మెజారిటీ రాకపోవడం, ఎన్డీఏ పక్షాల తో పీఎం మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం వల్ల తప్పని పరిస్థితుల్లో విపక్షం మాట వినాల్సిన పరిస్థితి పీఎం మోడీకి వచ్చింది, అంటే అతిషయోక్తి కాదు! అందుకే భయం లేకుండా, ఎవరైనా భయపెట్టినా ఇప్పుడు దేశంలోని విపక్షం భయపడేట్లు లేదు! పార్లమెంట్ లో బయట ప్రభుత్వం తప్పులను నిలదీసే పరిస్థితి ఉన్నది. ఎక్కడ కూడ ఎవరు కూడ రాజీ పడడం లేదు.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు**
**9951865223**

## జైలు కు భయపడని విపక్షం!

ఈడీ, సిబిఐ, ఐటి లను ప్రయోగించి విపక్షాలను జైల్లో పెట్టి సాధించేది కూడ ఏమి లేదు, అనేది ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియా 17 నెలలు జైలు లో ఉండి మొన్ననే బయటకు వచ్చి మరింత ఎక్కువ స్పిరిట్ తో కేంద్రం మీద విరచుక పడిన తీరు, అటు ఐదు నెలలకు పైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన ఝార?ండ్ సీఎం హేమంత్ సురేన్ లో కేంద్రం మీద ఉన్న అసంతృప్తి, ఆయన మాటలలో చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఇండియా కూటమి నేతలు ఎవ్వరు కూడ జైలు కు వెళ్లి వచ్చిన తర్వాత, జైల్లో ఉన్నప్పుడు కూడ పిరికితనం వారిని ఆవహించినట్లు కనిపించలేదు. ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ కూడ ధైర్యంగానే జైల్లో ఉన్నారు. త్వరగా బెయిల్ లభిస్తుందనే నమ్మకం తోనే ఉన్నారు. గత పది ఏండ్లలో 5000 ఈడీ, ఐటి, సిబిఐ కేసులు నమోదు అయితే, అందులో 40 మాత్రమే కొంత ఫలితాలను సాధించాయి. మిగతావి వీగి పోయే పరిస్థితి, దీనితోనే తెలుస్తుంది, ఈ పొలిటికల్ లీడర్ల మీద కేసులు, అరెస్ట్ లు అన్నీ, ఇలాంటి సాక్ష్యాలు లేని, బలహీనపు, కక్ష్య సాధింపు కేసులని, అందుకే ఇప్పుడు ధైర్యంగా ప్రభుత్వ దివాళాకోరు విధానాలను, నిర్ణయాలను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. పోరాడుతున్నాయి. ప్రజాస్వామ్యం లో రాజ్యాంగం ఇచ్చిన అన్నీ హక్కుల అమలు కోసం జరుగుతున్న పోరాటం లో పౌరులు కూడ కలిసి రావాలి! దర్నా మత్! నిజాయితీ గా ఎవరినైనా నిలదీసే వారికి భయం ఎందుకు? అందరికీ ఇండిపెండెన్స్ డే శుభాకాంక్షలు!

## ధీరుల త్యాగ ఫలం

ఎన్నో బెదిరింపు చర్యల ఎదిరింపు పరంపర
ఎన్నెన్నో తిరగబడి బిగించిన ఉక్కు పిడికిళ్ళు
మరెన్నో బలిదానాల నెత్తుటి మరకల పేజీలు
ఇంకెన్నో ఉవ్వెత్తున ఎగిసిపడే అగ్నికెరటాలు !
ఆంగ్ల వలస పాలన విముక్తికై తూటాలకు ఎదురొడ్డి
బానిస బంధన ఛేధనకై ఉరికంబానికి ఊయలలూగి
ఓ అహింసా వాదం మరో సాయుధ పోరు మార్గం
కుల మత భాషా బేషజాలకు నిప్పంటించిన వైనం !
లాల్ బాల్ పాల్ గాంధీ అంబేద్కర్ సరోజినీ
భగత్ ఆజాద్ అల్లూరి నేతాజీ వీరనారి ఝాన్సీ
వేలవేల ఉద్యమ దివిటీల ఉత్ప్రేరక కారకం
అంచెలంచెల క్విట్ ఇండియా ఉద్యమ శిఖరం !
అఖండ భరత అశేష జన నినాదం
కవి గాయక నాయక చైతన్య ప్రవాహం
ఎదఎదలో దేశభక్తి సమైక్య గీతాలాపనం
నిద్రాణ జాతి యావత్తు జాగృతమైన వైనం !
అమెరికా పౌరహక్కుల సమరానికి ప్రేరణగా
దక్షిణాఫ్రికా వర్ణ వివక్ష పోరుకు మార్గదర్శిగా
ఒకటా రెండా శతవసంతాల పోరాట ఘనచరిత
భరతమాత చరణాల చెంత నెత్తుటి దీపారాధన !

దేశమిచ్చిన దేహం కణకణం దేశానికే అర్పితం
తల్లీ! నీకోసం మరణం నా జన్మ ధన్యమనే సంకేతం
ధీరుల త్యాగగుణం భావితరం ఆశల వారధి కోసం
స్వేచ్ఛ సుమ ఫలాలిచ్చిన అమర వీరులకు వందనం !
(స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో)



**- కవిరత్న నాశబోయిన నరసింహ (నాన), ఆరోగ్య విస్తరణ అధికారి,**

## ఎప్పుడు?

కులం, మతం
ప్రాంతం, వర్ణం, వర్గం
పేద, ధనిక, మధ్య తరగతి
మనుషుల్ని మనుషులే
ఎంతగా విడదీసుకున్నారో
మనుషులు మనుషులే
ఎంత కొట్టుకుచస్తున్నారో

ఏ ఒక్కసారీ... ఏ ఒక్కసారీ...
మనసుపెట్టి ఆలోచించే తీరికేలేదు
చిన్నప్పుడు చేయి ముందుకు చాచి
ముక్తకంఠంతో వందలసార్లు చేసిన
ప్రతిజ్ఞను
ఎలా మరిచిపోయి బతుకుతున్నారో?

ఓ వైపు
విద్వేషాల విస్తరణకై
విస్తృత రచన కొనసాగుతుంటే
రకరకాల విషసంస్కృతులు
వరదనీటిలా వీధివీధికీ పాకుతుంటే
మరో వైపు
బిక్షగాళ్ళ సంఖ్య
రోజురోజుకూ మించిపోతుంటే
వీధిబాలలు నగరపు రోడ్డు కూడళ్ళ
వద్ద
జాతీయ జెండాలమ్ముకుంటుంటే

ఇలా చెప్పుకుంటూ పోయిన కొద్దీ
తగ్గని జాబితా తయారవుతుంటే
వేడుకలెంత ఘనంగా జరుపుకున్నా
ఏం లాభం? ఏం లాభం?


ఆలోచించండొక్కసారి
అసలీ దేశానికి
నిజమైన స్వాతంత్ర్యమేది?
యావత్ భారత్ జాతి
సగర్వంగా తలెత్తుకొని
జెండాకు సెల్యూట్
కొట్టాల్సిందెప్పుడు?
'మేరా భారత్ మహాన్' అంటూ
గొంతెత్తి నినదించాల్సిందెప్పుడు?



కార్తీక రాజు
హనుమకొండ
8977336447

# భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ఎత్తి పట్టాలి

***1947 ఆగస్టు 15న భారత దేశం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి వలస విముక్తి జరగడానికి కారణం ఏ ఒక్క వ్యక్తి ,ఏ ఒక్క సంస్థ కారణంగా చెప్పడం చరిత్రను వక్రీకరించడమే అవుతుంది.బలమైన తిరుగులేని రవి అస్తమించని సామ్రాజ్యవాద శక్తి అయిన బ్రిటన్ వలసాధిపత్యం కూలిపోవడానికి ఉపవాసాలతో నిరాహార దీక్షలతో వచ్చిందని కథలు వాస్తవ విరుద్ధమైనవి. బ్రిటిష్ వలస పాలనలో బ్రిటిష్ వలస పాలనకు పూర్వం భారత దేశం స్వయం సంపూర్ణ ఆర్థిక వ్యవస్థగా వున్నది ఆనాటి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయమే అయినప్పటికీ అనేక పరిశ్రమలు వృద్ధి చెంది ఉన్నాయి.దేశ అవసరాలు తీరుస్తూ ఉండడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతులు చేసేది. భారత దేశం నుండి మసాలా దినుసులు నూలు ,పట్టుబట్టలు వగైరా ఉత్పత్తులను ఈస్ట్ ఇండియా కంపెనీ కొనుగోలు చేసి ఇంగ్లాండ్ లో అమ్ముకునేది.ఈ లాభాల పైనే ఆధారపడి 18వ శతాబ్దములో ఇంగ్లాండ్ లో పారిశ్రామిక విప్లవ సంభవించింది. ఈ పారిశ్రామిక విప్లవ ఫలితంగానే బ్రిటిష్ వలస సామ్రాజ్యవాద ఆధిపత్య శక్తిగా ఆవిర్భవించింది. బ్రిటిష్ వలస పాలకులు భారతదేశంలోని చిన్న చిన్న రాజ్యాల పై దాడి చేసి ఆక్రమించుకున్నారు. భారతదేశంలో స్వదేశీ పరిశ్రమలను , చేతివృత్తులను నాశనం చేసినారు. ఆధునిక పరిశ్రమలను స్థాపించినారు.***



దేశంలోని ఇనుము ఉక్కు వగైరా ముడి సరుకులను బ్రిటిష్ వలసరాజ్యం కొల్లగొట్టింది. శ్రమ దోపిడి, ముడి సరుకుల దోపిడీకి అడ్డులేదు. వ్యవసాయం సంక్షోభానికి గురి అయింది.క్రూరమైన నల్ల చట్టాలు రూపొందించి ప్రశ్నించిన వారిని ఆందోళన చేసిన వారిని కఠినంగా అణచివేసినారు. కులం మతం వగైరా సాంస్కృతిక వ్యవహారాల్లో జోక్యం చేసుకొని విభజించి పాలించడం జరిగింది.వర్ణ వివక్షను అమలు చేసినారు. సైన్యంలో తిరుగుబాటు మొదలైంది. రాజ్యాలు భూములు అధిపత్యం కోల్పోయిన కొంతమంది ఫ్యూడల్ రాజులు బ్రిటిష్ వ్యతిరేకులుగా మారారు. వలస పాలనకు వ్యతిరేకంగా బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడికి వ్యతిరేకంగా, భూస్వామ్య ప్రభువులకు వ్యతిరేకంగా అనేక రైతాంగ పోరాటాలు, ఆదివాసి తిరుగుబాట్లు నిరంతరం కొనసాగినాయి. వలస పాలనకు వ్యతిరేకంగా మొదటి భారత స్వాతంత్ర సంగ్రామం 1857లో సిపాయి తిరుగుబాటు రూపంలో జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో 1885లో బ్రిటిష్ పాలకులు ప్రోత్సాహంతోనే కాంగ్రెస్ పార్టీ ఏర్పడింది. 1925 లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. బ్రిటిష్ వలస దోపిడీకి వ్యతిరేకంగా, క్రూరమైన అణచివేత చట్టాలకు వ్యతిరేకంగా స్వరాజ్య కాంక్షతో దేశవ్యాప్తంగా కార్మిక రైతాంగ విద్యార్థి మేధావి వర్గాలు నిరంతరం అనేకమైన ప్రజా ఆందోళనలు కొనసాగించినారు. ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించిన వారిలో ప్రధాన నాయకత్వం బూర్జువా వర్గానిదే ఆధిపత్య పాత్రగా ఉంది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మొదటి నుండి చివరి వరకు బ్రిటిష్ పాలకులతో కుమ్మక్కుతో కూడిన రాజీలు ఆందోళనలు గానే వున్నాయి. ఆందోళనలు కొనసాగిస్తూ భారత భూస్వామ్య ,బూర్జువా వర్గాలు తమ డిమాండ్లను సాధించుకోవడంగానే వీరి కార్యక్రమం కొనసాగింది. అయినప్పటికీ దేశవ్యాప్తంగా విస్తృతమైన ప్రజా ఉద్యమం నిరంతరం కొనసాగింది. అణచివేసిన ప్రతి సందర్భంలో మరింత ఉవ్వెత్తున ప్రజా ఉద్యమం ఎగిసి పడింది. ఉరిశిక్షలు కాల్పులు అరెస్టులు జైల్లు ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేకపోయినవి. మరొక వంక గద్దర్ వీరులు భగత్ సింగ్ ,అజాద్ చంద్ర శేఖర్,సుఖ దేవ్,రాజగురు,అల్లూరి సీతారామరాజు వగైరా అనేక మంది సాయుధ పోరాట మార్గంలో పోరాడి అమరులు అయినారు.

## అంతర్ జాతీయ విప్లవ వెల్లువల ప్రభావం

1917 లో రష్యాలో సోషలిస్ట్ విప్లవ విజయంతో ప్రపంచ వ్యాపితంగా వుప్పెన వలే ఉద్యమాలు ఎగసి పడి చైనాతో పాటు మరి కొన్ని దేశాల్లో కమ్యునిస్ట్ విప్లవ విజయాలు ముంగిట్లో వున్నాయి. వలసల కోసం సామ్రాజ్య వాదుల మధ్య రెండవ ప్రపంచ యుద్ధం కొనసాగుతున్న కాలం. హిట్లర్ ఫాసిజం ప్రపంచ ప్రజలకు ప్రధాన ప్రమాదంగా ముందుకు రాగా సోవియట్ సోషలిస్ట్ రష్యా నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతూ ఫాసిస్టు వ్యతిరేక ఐక్య సంఘటన ఏర్పడి ఫాసిస్ట్ కూటమిని నిర్మూలించింది. ప్రజలు విప్లవాలను కాంక్షిస్తూ జాతులు విముక్తిని కోరుతూ దేశాలు స్వతంత్రాన్ని కోరుతున్న కాలమది . జర్మనీ ఇటలీ జపాన్ ఫాసిస్ట్ సామ్రాజ్యవాద వలస పరిపాలనను దెబ్బతీయడం మాత్రమే కాకుండా బ్రిటన్ ఫ్రాన్స్ అమెరికా వగైరా సామ్రాజ్యవాద వలస వలసధిపత్యానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు ఉవ్వెత్తును ఎగిసిపడి సామ్రాజ్యవాదులను తన్ని తరుముతున్న కాలం ఆనాటిది. అంతర్జాతీయంగా దేశీయంగా వలస దోపిడికి తీవ్రమవుతున్న ఉద్యమాల ఫలితంగానే బ్రిటిష్ సామ్రాజ్య వాదులు తన్ని తరిమి వేయబడకుండా తమతో కుమ్మక్కు అవుతున్న కాంగ్రెస్ తో ఆగస్టు 15 అర్ధరాత్రి ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం చేసుకోక పోతే వలస పాలకులను ప్రజలు తన్ని తరిమి కొట్టే వారు .

## కాంగ్రెస్ కమ్యూనిస్టుల పాత్ర

కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర పోరాటంలో అనేక రాజీలు,వూగిసలాట,కప్ప గంతులు ఎన్ని వున్నప్పటికీ ఆనాటి జాతీయ ఉద్యమంలో దాని కీలక పాత్ర ఉన్నదనే విషయం గుర్తించ వలసిందే. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో చిన్న భూస్వామ్య వర్గం వున్నప్పటికీ బూర్జువా వర్గం మాత్రమే ప్రధాన నాయకత్వం వహించింది. కమ్యూనిస్ట్ పార్టీ అనేక పోరాటాలు త్యాగాలు చేసినప్పటికీ అనాడు కొనసాగుతున్న జాతీయ ఉద్యమంలో చొరవతో నాయకత్వ పాత్ర వహించలేదు. ఒక సందర్భంలో కాంగ్రెస్ కు పూర్తి వ్యతిరేకంగా మరొక సందర్భంలో దానికి తోకగా వ్యవహరించింది . నాజీ ఫాసిస్ట్ కూటమికి వ్యతిరేకంగా బ్రిటన్ సామ్రాజ్యవాదులతో ఐక్య ఫ్రంట్ లో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై మిలిటెంట్ పోరాటాన్ని నిర్లక్ష్యం చేసింది. బ్రిటిష్ సామ్రాజ్య వాదులు కాంగ్రెస్ పార్టీ రాజీ కుమ్మక్కులను బహిర్గతం చేసి భారత స్వతంత్ర ఉద్యమానికి బలమైన నాయకత్వం వహించలేదు. జనసంఘ్( సంఘ్ పరివార్) పూర్తిగా మనువాద బావ జాలం పై ఆధార పడిన పెద్ద భూస్వాములు పెద్ద మర్వాడి వ్యాపారస్తులతో కూడి వున్న స్వాతంత్ర్య ఉద్యమ వ్యతిరేక సంస్థగా మాత్రమే వున్నది తప్ప అది ఎన్నడూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర లేదు. అది పూర్తిగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు తొత్తుగానే ఉన్నది. బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా అనేక ఆదివాసి, రైతాంగ తిరుగుబాట్లు , సిపాయిల తిరుగు బాటు కోనసాగినవి .గదర్ వీరులు,అజాద్ హింద్ ఫౌజ్ ( భగత్ సింగ్ ,అజాద్ చంద్ర శేఖర్) కాంగ్రెస్ ,భారత కమ్యునిస్ట్ పార్టీ లు వగైరా సంస్థలు దేశ వ్యాపితంగా సాయుధ ,నిరాయుధ ఉద్యమాల ఫలితముగానే ఆగస్టు 15 స్వాతంత్ర్యం సిద్ధించింది.



## స్వదేశీ పెట్టుబడిదారుల దోపిడీ

ప్రపంచ వ్యాపితముగా జరిగిన స్వతంత్ర పోరాటాలు అన్నీ బూర్జువా వర్గ నాయకత్వంలో అనేక రాజీలతో బేరసారాలతో లోంగుబాటు వైఖరులతో కొనసాగినవే. పరాయి పాలన నుండి మాత్రమే స్వాతంత్ర్యం వచ్చింది అది స్వదేశంలోని బూర్జువా వర్గానికే ఆర్థిక అధిపత్యము, అధికారం. శ్రామిక ప్రజలకు మాత్రం శ్రమ దోపిడి అణచివేత వివక్షత అప్రజాస్వామ్యం వగైరాలే మిగిలినవి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతంలో కాంగ్రెస్, జనతా ,భారతీయ జనతా పార్టీ ( యూపీఏ ఎన్ డి ఏ) ప్రభుత్వాలుగా కొనసాగుతూ అన్ని రంగాలలో అన్ని ప్రాంతాలలో పెట్టుబడిదారి వర్గాల అధిపత్యం పూర్తిగా బలపడి అవినీతి నిరంకుశ రాజ్యంగా మారింది. ప్రజలపై దోపిడీ, అణిచివేత, వివక్ష పెరిగింది. ప్రజా స్వామ్యం అనేది బూర్జువా వర్గానికి సంపన్నులకు మాత్రమే తప్పశ్రామిక ప్రజలు( సాధారణ ప్రజలు) ఓటింగ్ యంత్రాలు అయినారు. ఓటుకు నోటు అయినారు. శ్రమదోపిడి, మానవ వనరుల దోపిడీ ,అవినీతి, భూకబ్జాలు ,అత్యాచారాలు, అప్రజాస్వామ్యం అణిచివేత, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విభజించి పాలించడంలో భాగంగా కులమత ప్రాంతీయ ఘర్షణలను రెచ్చగొట్టడం,అగ్ర కుల అధిపత్యం, ఫ్యూడల్ మత భావజాలాలకు తోడు పెట్టుబడి దారి సంస్కృతిని అభివృద్ధి చేయడంగానే నేటి పెట్టుబడుదారి వర్గాల పరిపాలన కొనసాగుతున్నది. పార్టీలు జెండాలు వేరైనా పెట్టుబడిదారీ వర్గానికి మేనేజ్మెంట్ కమిటీ గానే కాంగ్రెస్ ,జనత ,బిజెపి వగైరా పార్టీ లు పనిచేస్తున్నాయి. ఈ బూర్జువా పార్టీలు ఎప్పటికైనా శ్రామిక ప్రజలను దోపిడీ చేస్తూ అణచివేస్తూ అధికారం కొనసాగించే పార్టీలే. కుల మత రాజకీయాలు అనేక కమ్యూనిస్టు సంస్థల గ్రూపు రాజకీయాల ఫలితంగా శ్రామిక వర్గ ఐక్యత గాలికి ఎగిరిపోయి ఏదో ఒక బూర్జువా పార్టీకి మాత్రమే ప్రయోజనంగా వుంటున్నది. దోపిడీ అసమానతలు వివక్ష అధిపత్యం లేని శ్రామిక వర్గ రాజ్యం విప్లవ కమ్యూనిస్టుల నాయకత్వంలో సోషలిస్టు చైతన్యంతో కూడిన శ్రామిక వర్గ ఐక్యత ఏర్పడక పోతే ఎంతకాలమైనా పెట్టుబడిదారీ వర్గాల దోపిడీ పాలనే కొనసాగుతుంది. బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజలు ఐక్యంగా పోరాడిన స్ఫూర్తి నేడు అవసరమైనది. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు వగైరా స్వతంత్ర సమరయోధులకు జోహార్లు.

**జంపన్న**
**(మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)**




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
15.08.2024






## వినేశ్ ఫొగాట్‌కు నిరాశే

**అప్పీల్‌ను తిరస్కరించిన కాస్**

**పారిస్(జనంసాక్షి):** భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ లో నిరాశ ఎదురైంది. పారిస్ ఒలింపిక్స్‌లో తనపై అనర్హతను సవాలు చేస్తూ వినేశ్ చేసిన అప్పీల్‌ను కాస్ కొట్టివేసింది. ఫైనల్‌కు చేరిన తర్వాత అనర్హత వేటు వేయడంతో తనకు రజత ఇవ్వాలని వినేశ్ అప్పీల్‌లో కోరింది. దీనిపై విచారణ చేపట్టిన కాస్ అడ్‌హక్ డివిజన్ బుధవారం తీర్పును ఇచ్చింది. ఫొగాట్ చేసిన అప్పీల్‌ను కాస్ తిరస్కరించిందని భారత ఒలింపిక్ సంఘం ప్రకటించింది."యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్,

మిగతా 4లో..

# ప్రపంచంతో పోటీపడుతున్నాం.. పక్కరాష్ట్రాలతో కాదు

## ఒక్క అమెరికా పర్యటనలోనే రూ. 31,500 కోట్ల పెట్టుబడులు



- ఒప్పందంలో భాగంగానే కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు
- మరో కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం..
- ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కోకాపేటలో క్యాంపస్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**హైదరాబాద్(జనంసాక్షి):** పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన విజయవంతంగా సాగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. మేం కొత్త సిటీని నిర్మించాలని భావిస్తు న్నాం.. ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కాగ్నిజెంట్ కూడా ఫ్యూచర్ సిటీలో సంస్థను నెలకొల్పాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పని విధానం మారలేదు.. నా పోటీ ఏపీ, తమిళనాడుతో కాదు.. నా పోటీ ప్రపంచంతోనే అని సిఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ఫ్యూచర్ సిటీగా మారనుంది.. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ముఖచిత్రంలో నిలబెడతామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ లోని కోకాపేట్‌లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు. కాగ్నిజెంట్ కు మేం వంద శాతం సపోర్ట్ చేస్తామన్నారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రతి రంగంలో హైదరాబాద్ రాణిస్తోంది.. తెలంగాణలో అత్యధికంగా ఉద్యోగాలిచ్చిన రెండో సంస్థ కాగ్నిజెంట్ అన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చేందుకు ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. భద్రత, లాభం ఉంటుంది.. పెట్టబడు లు పెట్టేవారిని మా ప్రభు త్వం రక్షణ ఇస్తుంది సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలావుంటే ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో మంచి వాతావరణం

మిగతా 4లో..



**రూ.2 లక్షల రుణమాఫీ,సీతారామ ప్రాజెక్టు**

## ప్రారంభానికి సర్వంసిద్ధం

- నేడు సీఎం చేతుల మీదుగా ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ
- వైరాలో భారీ రైతు సభ..
- చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల

**భద్రాద్రి కొత్తగూడెం(జనంసాక్షి):** జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్ర్య ద్రినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా

మిగతా 4లో..

## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

**తెలంగాణ నుంచి పోటీకి ఖరారు చేసిన అధిష్టానం**




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ ని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

మిగతా 4లో..




## 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరొచ్చు

- రాష్ట్రాలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్
- బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలలి
- కేంద్రం, గనుల కంపెనీలకు సూచించిన ధర్మాసనం



**కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియామకానికి**

## సుప్రీం పచ్చజెండా

- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన ధర్మాసనం
- నియామకాన్ని అడ్డుకోలేమని వెల్లడి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్య నారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త

మిగతా 4లో..






## కోల్‌కతా వైద్యురాలిపై సామూహిక అత్యాచారం!

- కేసులో సంచలన విషయాలు వెలుగులోకి
- తక్షణం చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్

**కోల్‌కతా(జనంసాక్షి):** కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ ఘటనపై వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరో వైపు దీనిపై సీబీఐ విచారణకు కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఆసుపత్రి నిర్లక్ష్య వైఖరి, యాజమాన్యం ప్రమేయం ఏదైనా ఉందా..? అనే అంశాలపై కూడా దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టనుంది.ఈ కేసు విచారణలో ప్రధానంగా సీబీఐ ఆరు అంశాలపై దృష్టిపెట్టనున్నట్లు సమాచారం. వైద్యురాలిపై ఒక్కరే అఘాయిత్యానికి పాల్పడ్డారా.. లేదా ఎక్కువమంది ఉన్నారా..? ఈ ఘటనలో అరెస్టు చేసిన నిందితుడు సంజయ్‌రాయ్ వెనక ఎవరైనా ఉన్నారా..? ఘటన తర్వాత సాక్ష్యాలను నాశనం చేశారా..? ఈ ఘటనను మొదట ఎందుకు ఆత్మహత్యగా చిత్రీకరించారు..? ఈ ఘటనలో ఆస్పత్రి యాజమాన్యం ప్రమేయం ఏమైనా ఉందా..? రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంటే.. ఉదయం వరకు పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు..? ఇలా పలు అంశాలపై సీబీఐ బృందం దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.ఈ కేసులో

మిగతా 4లో..

**హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు**

## రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం

- ప్రకటించిన కేంద్ర హోంశాఖ
- దేశవ్యాప్తంగా మొత్తం 1037 మందికి అందించనున్న కేంద్ర ప్రభుత్వం



**దిల్లీ(జనంసాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను బుధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 1037 మందికి ఈ పతకాలను అందజేయనున్నారు. ఇక, ఈసారి అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీసు పతకం ఒకరిని వరించింది. అది కూడా తెలంగాణకు చెందిన వ్యక్తి కావడం విశేషం. హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య కు రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్‌ను

మిగతా 4లో..

## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**నేషనల్ రైఫిల్స్‌కు చెందిన కెప్టెన్, నలుగురు మిలిటెంట్లు మృతి**

వార్త 4లో

### కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను

# ఎమ్మెల్సీలుగా నియమకానికి సుప్రీం పచ్చజెండా

నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్లు కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లియర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**శ్రీనగర్(జనంసాక్షి):** స్వాతంత్య్రదినోత్సవానికి ఒక రోజు ముం దు.. జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో ఉగ్రవాదులతో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ సమయంలో భార త సైన్యానికి చెందిన 48 నేషనల్ రైఫి ల్స్‌కు చెందిన ఒక కెప్టెన్ వీరమరణం పొందాడు. ఆపరేషన్ ఇంకా కొనసాగు తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పౌరుడు కూడా గాయపడ్డాడు. మరో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారని సమాచా రం. శివగఢ్-అస్సార్ బెల్ట్‌లో ఉగ్రవా దులు దాక్కున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో రక్తపు మరకలు ఉండడంతో కాల్పుల్లో ఓ ఉగ్రవాది గాయపడి ఉండొచ్చని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి భద్రతా బలగాలు ఒక ఎం4 కార్బైన్, మూడు బ్యాగులను స్వాధీనం చేసుకున్నాయని వర్గాలు తెలిపాయి. ఉధంపూర్ జిల్లాలోని పట్నీతోప్ ప్రాంతానికి సమీపంలోని అకర్ అడవుల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు భావిస్తున్నామని, ఈ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని ఆయన చెప్పారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్న ఒక ఉన్నత స్థాయి సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తున్నారు. దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభం కావడం గమనార్హం. భారత సైన్యం ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ అస్సార్ అని పేరు పెట్టింది. మంగళవారం తెల్లవారుజామున, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో వరుసగా నాలుగో రోజు కూడా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగాయి. మంగళవారం తెల్లవారుజామున అహ్లాన్ గగర్మండు అటవీప్రాంతంలో కొన్ని అనుమానాస్పద కార్యకలాపాలను సెర్చ్ పార్టీలు గమనించి, వారి ఆచూకీ కోసం కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు అదనపు భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. కాశ్మీర్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వీకే బిర్ది విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. ఆగస్ట్ 10న అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందగా, కోకెర్‌నాగ్ బెల్ట్‌లోని అహ్లాన్ గగర్‌మండు అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించబడింది.

# కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ నిరాకరణ

**తదుపరి విచారణను 23కి వాయిదా వేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్ట్ వ్యవహారంలో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. ఇదే సమయంలో సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో పాటు సీబీఐ అరెస్ట్‌ని ఢిల్లీ హైకోర్టు సమర్థించడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్ వేశారు. లిక్కర్ స్కామ్‌లో అవినీతి జరిగిందన్న సీబీఐ ఆరోపణల్ని వ్యతిరేకించారు. అయితే..ఈ పిటిషన్‌ల ఆధారంగా సుప్రీంకోర్టు అఃఎకి నోటీసులిచ్చింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 'ప్రస్తుతానికి బెయిల్ ఇవ్వలేం. నోటీసులు మాత్రమే ఇవ్వగలం' అని స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ డిప్యుటీ సీఎం మనీశ్ సిసోడియాకి ఇటీవలే బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. ఆ తరవాత రెండు రోజులకే అరవింద్ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. సీబీఐ, ఈడీ విచారణను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ కావాలని కోరారు. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు ఇదే వ్యవహారంపై విచారణ జరిపింది. సీబీఐ అరెస్ట్‌ని అక్రమమని కేజ్రీవాల్ వాదించినప్పటికీ కోర్టు ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదు. ఈ అరెస్ట్ అనైతికం కాదని తేల్చి చెప్పింది. పక్కా సాక్ష్యాధారాలున్నప్పుడు అక్రమం అని ఎలా అంటామని ప్రశ్నించింది. ఆగస్టు 5వ తేదీన ఈ తీర్పునిచ్చింది. ఆ తరవాతే కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టుకి కీలక విషయాలు వెల్లడించారు. తనను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. అయితే...ఈ ఆరోపణల్ని సీబీఐ, ఈడీ కొట్టిపారేశాయి. ఈడీ అధికారులు లిక్కర్ స్కామ్ కేసుని విచారించి కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారు. ఆ తరవాత సీబీఐ కూడా రంగంలోకి దిగింది. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ అవినీకితి పాల్పడ్డారనడానికి తమ వద్ద సాక్ష్యాధారాలున్నాయని తేల్చి చెప్పింది. అంతకు ముందు ఈడీ కూడా ఇదే వాదన వినిపించింది. ఈ స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలేనని స్పష్టం చేసింది.





# ప్రపంచంతో పోటీపడుతున్నాం.. పక్కరాష్ట్రాలతో కాదు

లో చర్చలు ఫలప్రదంగా జరిగాయని కొనియాడారు. ఫారిన్ టూర్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. 11 రోజుల తరువాత సిఎం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో తెలంగాణకు మంచి ఎంకరేజ్ మెంట్ ఉందని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారని, కాగ్నిజెంట్‌తో పాటు చాలు కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. మూసీనది పునర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తాము ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా అభివృద్ధి కోసం పని చేస్తున్నామని, విదేశీ పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేలా చర్చలు జరిపామని, రాజకీయాలకు అతీతంగా విదేశాల్లో అందరినీ కలిశామని బాబు స్పష్టం చేశారు. ఐటి, ఇండస్ట్రీస్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీయులు ఉత్సాహం చూపిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యూచర్ సిటీ విషయంలో కూడా చాలా మంది ఆసక్తి చూపెట్టారని వెల్లడించారు. రాబోయే రెండు మూడేళ్లలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఈ రోజు ఈ అడుగులు వేసి చూపించామన్నారు. కాగ్నిజెంట్‌తో పాటు ఇతర కంపెనీలు కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారని చెప్పుకొచ్చారు. వారందరికీ నమ్మకం కల్పించడానికి అభయం ఇవ్వడానికి ముఖ్యమంత్రి పర్యటించారని మంత్రి స్పష్టం చేశారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో పాటు ఇతర పారిశ్రామిక వేత్తలతో మాట్లాడడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉదాహరణలు తీసుకొని మూసీ నది పునర్నిర్మాణం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మూసీ నది పునర్నిర్మాణం ఒక గ్రీన్ ప్రాజెక్ట్‌గా ముందుకు తీసుకెళ్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్తామనే నమ్మకాన్ని వారిలో కల్పించామన్నారు. తాము విదేశీ పర్యటనకు వెళ్ళే ముందు ఎన్ని వేల కోట్లు పెట్టుబడి వస్తాయని ఆలోచించలేదన్నారు. కానీ మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. ఇదే విధంగా ముందుకు కొనసాగుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

**శంషాబాద్‌లో సిఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం**

అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ చేరుకుంది. అమెరికా, దక్షిణకొరియాలో సీఎంతో పాటు, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ఆయా దేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం బృందం సమావేశాలు నిర్వహించింది. సీఎం బృందానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం లో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతంగా ముగిసిందని శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన సాగగా.. చాలా రోజుల తర్వాత రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా లోని సియోల్ కి చేరుకున్నారు. దక్షిణ కొరియాలో రెండ్రోజుల పాటు రేవంత్ రెడ్డి పర్యటించారు. పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించారు. అక్కడ పలు కంపెనీలతో ఎంవోయూలు చేసుకున్నారు. అందులో భాగంగా కాగ్నిజెంట్‌తో చేసుకున్న ఒప్పందం మేరకు.. వచ్చి రాగానే కోకాపేటలో కొత్త క్యాంపస్‌కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 5న తెలంగాణ సర్కార్‌తో కాగ్నిజెంట్ సంస్థ అమెరికాలో ఎంవోయూ చేసుకుంది. ఆ మేరకు 10 రోజుల్లోనే విస్తరణకు శ్రీకారం చుట్టారు. అమెరికా వేదికగా తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన వచ్చింది. తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికా లోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించారు. పర్యటనలో భాగంగా 50కి పైగా సమావేశాలు, 3 రౌండ్ టేబుల్ మీటింగ్‌లు నిర్వహించి పలు కంపెనీ లను క్షేత్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం 19 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. దీంతో, రాష్ట్రంలో 30 వేల 750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ క్టలెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధుల తోనూ సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. హన్ రివర్ ప్రాజెక్టును సందర్శించి సియోల్ డిప్యూటీ మేయర్ తో భేటీ అయ్యారు. శామ్‌సంగ్ హెల్త్ కేర్ యూనిట్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. కాల్ టెక్స్ కంపెనీ ప్రతినిధులతో పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇప్పటికే వరంగల్ టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ సానుకూలంగా స్పందించింది.

### తెలంగాణ హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం

ప్రకటించారు. తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య 2022లో ఓ చోరీ కేసులో ధైర్యంగా వ్యవహరించారు. గొలుసు దొంగతనాలు, ఆయుధాల డీలింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు దుండగులు ఇషాన్ నిరంజన్ నీలంనల్లి, రాహుల్‌ను సాహసోపేతంగా పట్టుకున్నారు. 2022 జులై 25న చోరీకి పాల్పడుతుండగా యాదయ్య వీరిని అడ్డుకున్నారు. దీంతో దుండగులు ఆయనపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. ఛాతీపై పలుమార్లు పొడిచారు. తీవ్ర రక్తస్రావంలోనూ ఆయన వారిని పట్టుకున్నారు. గాయాల కారణంగా 17 రోజుల పాటు ఆయన ఆసుపత్రి పాలయ్యారు. దుండగులను పట్టుకునే క్రమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ఈ ఏడాది అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకాన్ని ప్రకటించారు. ఈ ఏడాది మొత్తం 1037 మందికి ఈ పతకాలు ప్రకటించారు. ఇందులో 213 మందికి పోలీస్ మెడల్స్ ఫర్ గ్యాలంటరీ, 94 మందికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 729 మందికి పోలీసు విశిష్ఠ సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను అందజేయనున్నారు. ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 21 మందికి, ఆంధ్రప్రదేశ్ నుంచి 25 మందికి ఈ పతకాలు దక్కాయి. తెలంగాణలో ఒకరికి రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం, ఏడుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 11 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు ఇవ్వనున్నారు. ఇక, ఆంధ్రా నుంచి నలుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 19 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు అందజేయనున్నారు. ఏపీ నుంచి గ్యాలంటరీ పతకానికి ఇన్‌స్పెక్టర్ షేక్ సర్దార్ ఘని, ఎస్ఐ నవ్వన అరుణ్ కుమార్, రిజర్వ్ ఎస్ఐ మైలాపల్లి వెంకట రామ పరదేశీ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజన గౌరీశంకర్‌లు ఎంపికయ్యారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పురస్కారాలకు ఐజీ మీసాల రవిప్రకాశ్, ఇన్‌స్పెక్టర్ దాసరి దండు గంగరాజు ఎంపికయ్యారు.

### వినేశ్ ఫొగాట్‌కు నిరాశే

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ విధించిన అనర్హతను సవాలు చేస్తూ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ చేసిన అప్పీల్‌ను కాస్ తిరస్కరించడంగ్భ్రాంతికి, నిరాశకు గురిచేసింది. రజత పతకం ఇవ్వాలని వినేశ్ చేసిన అభ్యంథనను తోసిపుచ్చుతూ కాస్ ఆగస్టు 14న తీర్పును ఇచ్చింది" అని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫ్రీస్టైల్ 50 కేజీల విభాగంలో 100 గ్రాములు అదనంగా బరువు ఉందని వినేశ్‌పై అనర్హత వేటు వేసింది.

### ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని

**భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** న్యూయార్క్‌లోనిఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న రుచిరా కాంబోజ్ జూన్‌లో రిటైరయ్యారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ పదవిలో హరీశ్ పర్వతనేని నియామకం అనివార్యమైందని స్పష్టం చేసింది. మరికొద్ది రోజుల్లో ఆయన తన పదవి బాధ్యతలు చేపడతారని వివరించింది. ప్రస్తుతం హరీశ్ పర్వతనేని జర్మనీలో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపింది. 1990, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి హరీశ్ పర్వతనేని. 2021, నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారిగా ఆయన నియమితులయ్యారు. అంతకుముందు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఆర్థిక సంబంధాల విభాగంలో అదనపు కార్యదర్శిగా విధులు నిర్వహించారు. గత మూడు దశాబ్దాల పాటు పలు ద్వైపాక్షిక ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే జీ 20, జీ 7, బ్రిక్స్, ఐబీఎస్ఏలో సైతం ఆయన ముఖ్య భూమిక పోషించారు. తూర్పు ఆసియాతోపాటు విదేశీ ప్రచార విభాగాల్లో కూడా పని చేశారు. భారత ఉప రాష్ట్రపతికి ఓఎస్‌డీగా, సంయుక్త కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. వివిధ దేశాల్లోని భారత రాయబార కార్యాలయంలో సైతం ఆయన వివిధ హోదాల్లో పని చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంగా హరీశ్ పర్వతనేని గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. పర్వతనేని నందితను హరీశ్ వివాహం చేసుకున్నారు. యునైటెడ్ నేషన్స్‌లో భారత శాశ్వత ప్రతినిధిగా పని చేసిన రుచిర కాంబోజ్.. ఈ ఏడాది జూన్ 1వ తేదీన రిటైరయ్యారు. ఆ పదవిని చేపట్టిన తొలి భారతీయురాలిగా ఆమె ఖ్యాతిని ఆర్జించారు. 1987లో సివిల్స్‌లో టాపర్‌గా రుచిర కాంబోజ్ నిలిచారు.

### రూ.2 లక్షల రుణమాఫీ,సీతారామ ప్రాజెక్టు

# ప్రారంభానికి సర్వం సిద్ధం

వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. ఇలాగా... రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్‌ల వద్ద మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేనున్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తు న్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది. తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి. అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.

# కోల్‌కతా వైద్యురాలిపై సాముహిక అత్యాచారం!

దర్యాప్తు చేపడుతున్న స్పెషల్ క్రైమ్ యూనిట్.. ఘటనా స్థలంలో ఫింగర్ ప్రింట్స్, కాలిముద్రలు, ఇతర ఫోరెన్సిక్ ఎవిడెన్స్‌లను పరిశీలించనుంది. నిందితుడు అక్కడే ఉన్నాడా అని తేల్చనుంది. మరోవైపు ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరెవరు ఉన్నారనేది తెలుసుకునేందుకు మొబైల్ ఫోన్ డేటాను పరిశీలించనుంది. ఆసుపత్రి వైద్యుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకోనుంది. హత్యకు ముందు జూనియర్ వైద్యురాలితో కలిసి భోజనం చేసిన ఆమె నలుగురు స్నేహితులను కూడా విచారించనుంది. ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో ఈ కేసు విచారణపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల ఓ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. విచారణను స్థానిక పోలీసులు ఆదివారం వరకూ తేల్చకపోతే.. సీబీఐకి అప్పగిస్తామని వెల్లడించారు. అయితే.. ఈ విషయంలో హైకోర్టు కలగజేసుకొని.. సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం ఉన్నందున.. మరింత సమయం వృథా కాకూడదని, వెంటనే కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని దస్త్రాలను బుధవారం ఉదయం 10 గంటల్లోపు సీబీఐకి అందజేయాలని పోలీసులకు సూచించింది. జూనియర్ వైద్యురాలిపై అత్యంత పాశవిక దాడి జరుగుతుంటే ఆసుపత్రిలో ఉన్నవారికి ఆ విషయం తెలియకపోవడం, యాజమాన్యం ఆలస్యంగా స్పందించడంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. మంగళవారం నాటి విచారణలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఈ ఘటన అనంతరం వైద్యుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో నైతిక కారణాలతో రాజీనామా చేసిన ఆర్జీకార్ ఆసుపత్రి ప్రిన్సిపల్‌కు.. గంటల వ్యవధిలోనే కొత్త బాధ్యతలు అప్పగించడాన్ని కోర్టు ప్రశ్నించింది. ఆయన్ను వెంటనే విధుల నుంచి తొలగించి, సెలవుపై పంపాల్సిందిగా ఆదేశించింది.

**తక్షణం చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్**

పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ కేసుకు సంబంధించిన భయానక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సామూహిక అత్యాచారం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఈ ఘటనపై స్పందించారు. ఈ దారుణంతో యావత్ దేశం ఉలిక్కిపడిందని, వైద్యవర్గాలు, మహిళల్లో అభద్రతా వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 'బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులు నిందితుడిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆసుపత్రి, స్థానిక యంత్రాంగంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మెడికల్ కాలేజ్ వంటి ప్రదేశాల్లోనే డాక్టర్లకు భద్రత లేకపోతే.. పై చదువుల కోసం ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు బయటకు ఎలా పంపిస్తారు..? నిర్భయ కేసు తర్వాత కఠిన చట్టాలు వచ్చినప్పటికీ ఇలాంటి నేరాలను నిలువరించడంలో ఎందుకు విఫలం అవుతున్నాం. హాథ్రస్ నుంచి ఉన్నావ్, కథువా నుంచి కోల్‌కతా వరకు.. ఇలా వెలుగులోకి వస్తోన్న ఘటనలపై ప్రతిపార్టీ, సమాజం తీవ్ర చర్చ జరపాలి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి' అని రాహుల్ పోస్టు పెట్టారు. బెంగాల్ హత్యాచార కేసులో బాధిత కుటుంబానికి ఎట్టిపరిస్థితుల్లోనూ న్యాయం జరగాలని, దోషులకు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ స్పందించారు. ఇది హృదయవిదారక ఘటన అని వ్యాఖ్యానించిన ఆమె.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తృణమూల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆసుపత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా.. పలు భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'ఆమె శరీరానికి అయిన గాయాలను చూస్తుంటే ఒక వ్యక్తి మాత్రమే దాడి చేసినట్లు కన్పించట్లేదు. మృతురాలి వ్యక్తిగత అవయవాల్లో 150 మిల్లీగ్రాములు వీర్యం ఉన్నట్లు పోస్ట్‌మార్టం నివేదికలో ఉంది. ఆ మోతాదు కేవలం ఒకే వ్యక్తికి సాధ్యం కాదు. ఇందులో ఎక్కువ మంది దారుణానికి పాల్పడి ఉండొచ్చు' అని అఖిల భారత ప్రభుత్వ వైద్యుల సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబర్ణ గోస్వామి అభిప్రాయపడ్డారు.

### కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

కె.కే శవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘంఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్ తస,మీసా భారతి, వివేక్ ఠాకుర్, దీపేంద్రసింగ్ హుడా ఉదయన్ రాజే భోస్లే, కె.సి. వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (భాజపా) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగాణలో భారాస తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కేకే రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో, ఒడిశాలో ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

# 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరొచ్చు

**ఢిల్లీ(జనంసాక్షి):** ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వం లోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే, ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని.. గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ. 70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపజేయాలని కేంద్రం అభ్యర్థించింది. దీనిపై ఇటీ వల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజా గా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువ రిం చింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

## తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల, ఆగస్టు 14 (జనం సాక్షి)**
రైతుల సంక్షేమం, రైతును రాజు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శ్రీరంగాపూర్ రంగసముద్రం నుండి వీపనగండ్ల, పుల్గర్ చర్ల, కల్వరాల బీమా పేస్ 2 ఔటర్ ఫర్ రెగ్యులేటర్ వద్ద కొబ్బరికాయ కొట్టి పూలుచల్లి కాలువ ద్వారా రైతులకు పంటలు పండించడానికి సాగునీరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... రైతే రాజు ను చేయాలనే నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు రైతుల కోసం పనిచేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15వ తారీకు చేస్తున్నామని ఇదివరకే రూపాయలు లక్ష, లక్షన్నర రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సన్నరకం వడ్లు పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు క్వింటాలకు ఇస్తామని తెలిపారు. అర్హులై ఉండి రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని సాంకేతికత లోపం వలన జరిగిన తప్పిదం కావున రైతులు వ్యవసాయ అధికారులను కలిసి అవసరమైన పత్రాలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వీపనగండ్ల మండల మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, పానగల్ మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య మరియు ప్రభుత్వ అధికారులు సత్య శీలా రెడ్డి, ఈ ఈ కేశవరావు, డిప్యూటీ ఇంజనీర్లు రాజ్ కుమార్, కిరణ్, ఏ.ఈ లు కిషోర్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించేందుకు సహకారం అందిస్తా..!

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి




**నాగర్ కర్నూల్ ఆర్సీ ఆగస్టు 14(జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రోత్సహకాలను పొందేందుకు విద్యార్థులు పోటీపడి విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు పాఠశాలకు సౌకర్యాలు కల్పిస్తున్న క్లాస్ మెంట్ క్లబ్ లో తాను సభ్యులుగా చేరుతానని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని విద్యార్థులు చెట్ల కింద విద్యను అభ్యసిస్తున్నారని త్వరలో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులు ఎవరు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనును సంప్రదించవచ్చు అని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందని ఇటీవల రాష్ట్రం లో 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం జరిగిందని వీటి వల్ల రాష్ట్రంలో ఎనిమిది వందల మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలని తెలిపారు. పాఠశాలల నిర్మాణాలకు మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో పాటు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ కౌన్సిలర్లు కావలి శ్రీను, సునీంద్ర, బచ్చన్న యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అలసత్వం తగదు

### అదనపు కలెక్టర్ మిట్టల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
విధి నిర్వహణలో అలసత్వం తగదని చర్యలు తప్పవని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం దామరగిద్ద ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో అలసత్వం ప్రదర్శించరాదని పనులు ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. మొక్కలు నాటడం నర్సరీల నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి వర్షపు నీటి సంరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను గురించి పరిశీలించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్లకు సూచించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. డెంగ్యూ,వైరల్ ,మలేరియా లాంటి జ్వరాల కేసుల గురించి ఆరా తీశారు. జ్వర ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఔషధాల లభ్యత,ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు, బ్లడ్ బ్యాంక్/ప్లేట్‌లెట్ కాంపోనెంట్ యాక్సెస్ ఇన్‌కేస్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ సంతోష్




**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 14 (జనం సాక్షి)**
సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ బియం. సంతోష్ ఆదేశించారు. బుధవారం గద్వాల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు వైద్య సేవలు సమీక్షించారు. డయాగ్నొస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంక్, మెడికల్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. డయాగ్నొస్టిక్ సెంటర్ కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి పంపిస్తున్న శాంపిల్స్, విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారు, వారికి వైద్యం, వైద్య పరిక్షలు ఎలా అందిస్తున్నారు, ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య సేవల కోసం వచ్చే రోగులకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలని అన్నారు. ప్రజలకు అన్ని రకాల మెడికల్, డయాగ్నోస్టిక్ టెస్టులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. రాపిడ్ టెస్ట్ చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో డెంగ్యూ రోగులకు ప్లేట్‌లెట్స్ ఎక్కించే ఎస్‌డీపీ (సింగిల్‌డోనర్ ప్లేట్‌లెట్) మిషన్‌ను పరిశీలించి, యంత్రాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకునిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్‌ఓ సిద్దప్ప, హాస్పిటల్ సూపరింటెండెంట్ వినోద్, పాథలజిస్ట్ డాక్టర్ చైతన్య, ఫార్మసిస్ట్ వెంకటస్వామి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

## నార్కోటిక్ డ్రగ్స్ టెస్ట్ కిట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దామని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ అధికారులకు నార్కోటిక్ డ్రగ్స్ టెస్ట్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేయాలని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ పై యువతకు, విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని తెలిపారు. యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ వైపు ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడంలో యువత పోలీసులకు సహకరించాలని కోరారు. యువకులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి, క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని మరియు నేరా ప్రవృత్తి పైపు దారితీస్తుందని ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఇప్పటినుండి జిల్లాలో మాదాకద్రవ్యాలు సేవిస్తే డ్రగ్స్ టెస్ట్ కిట్స్ ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని టేస్టుల్లో పాజిటివ్ వస్తే అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐలు శివశంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు బాల వెంకటరమణ, సునిత తదితరులు పాల్గొన్నారు.



## అవాంచనీయ సంఘటనల నిర్మూలనకు బాంబ్ స్క్వాడ్ తనిఖీ

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి):**
మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా సాయుధ దళ డిఎస్పీ రంగ నాయక్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా పోలీస్ బాంబు డిటెక్షన్ మరియు డిఫ్యూజ్ లేదా డిస్పోజల్ స్క్వాడ్ వారు స్పెషల్ డే అయిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెదక్ పట్టణ పరిసరాలను చెక్ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి, అందులో భాగంగా స్పెషల్ డే అయిన 15 ఆగస్ట్ 2024 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం మెదక్ జిల్లాలో జన సాంద్రత అధికంగా ఉన్న రద్దీ ప్రదేశాలైన బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, గవర్నమెంట్ ఆఫీసులు మరియు సినిమా థియేటర్లలో తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖిల ద్వారా సంఘవిద్రోహశక్తుల విధ్వంస కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయొచ్చని మరియు ప్రజల్లో పోలీసుల పట్ల భద్రత భావం పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని తద్వారా ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్లు హెడ్ కానిస్టేబుల్ షాహెద్ అలీ, కానిస్టేబుల్లు నర్సిములు, సిద్ధిరాములు, దుర్గాప్రసాద్,రాజేష్ మరియు పోలీస్ డాగ్ అయిన సింబలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్ బ్యూరో, ఆగస్టు 14(జనంసాక్షి):**
మెదక్ జిల్లాలోని కౌడిపల్లి,నార్సింగి మండల కేంద్రాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు,మందులు నిల్వ ఉంచే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవలాన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవలాన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండలాన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లు సమన్వయంతో పని చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు పరీక్షకు జరగాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, ఆగస్టు 14 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులతో మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్‌లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ?ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రోగుల సమాచారం హాస్పిటల్లో ఉండాలన్నారు. గ్రామం నుంచి వచ్చిన వ్యక్తికి త్వరగా పరీక్షలు చేయడం ద్వారా, పరీక్షల ఫలితాలను త్వరగా అందించడం ద్వారా ఆ గ్రామంలో మరొక వ్యక్తికి ఆ వ్యాధి రాకుండా చర్యలు తీసుకొని వెంటనే అవగాహన కార్యక్రమం తోపాటు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల న్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాల న్నారు. ఆస్పత్రిలో ల్యాబ్లు 24 గంటలు పని చేయాలన్నారు. త్వరగా రోగులకు ఫలితాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ఆస్పత్రి సూపరిండెంట్ శివదయాళ్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలి

### పేట జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
విష జ్వరాలను అరికట్టి ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టర్ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఇప్పటిదాకా ఎన్ని డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల కేసులు నమోదు అయ్యాయని వైద్య అధికారులను అడిగారు. 6 డెంగ్యూ, 193 వైరల్ జ్వరాల కేసులు నమోదు అయినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మలేరియా కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డెంగ్యూ కేసులు ఎక్కడి నుంచి వస్తున్నాయని, వారి వివరాలను సేకరించాలన్నారు. కేసులు నమోదైన గ్రామాలు, ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ నిర్ధారణ పరీక్ష ర్యాపిడ్ కిట్స్ ఉన్నాయా? రోజులో ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారని? ఇంకా మనకు అవసరమైన కిట్స్ గురించి వివరాలు ఇవ్వాలన్నారు. అలాగే మందుల కొరత విషయమై వైద్యులతో చర్చించారు. కొరత ఉన్న మందుల నివేదికను తనకు అందజేయాలన్నారు. కాగా ఆసుపత్రిలో పడకల కొరత ఉందని వైద్య సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పారిశుధ్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్, సెక్యూరిటీ సిబ్బంది కూడా అవసరమని కలెక్టర్ కు వివరించారు. బ్లడ్ బ్యాంక్‌లో నిల్వ ఉన్న బ్లడ్ వివరాలను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్, సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, అర్ఎంఓ పావని, ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతలో మత విష బీజాలు నాటుతున్న బీజేపీ




## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్

**వనపర్తి, ఆగస్టు14 (జనంసాక్షి):**
బీజేపీ మతం పేరు మీద యువతలో విష బీజాలు నాటుతోందని, వారి తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ హెచ్చరించారు. వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం తెల్లరాళ్లపల్లిలో బుధవారం సిపిఐ పార్టీ ముఖ్యుల సమావేశం మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి అధ్యక్షతన జరిగింది. శ్రీరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత దృష్టి ప్రజా సమస్యల వైపు మళ్లకుండా మతం కార్డును అడ్డుపెట్టి బిజెపి రాజకీయ పబ్బం గడుపుకుంటోందన్నారు. దేశంలో కార్మిక, కర్షక, తాడిత పీడిత వర్గాల ప్రజలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కూలీలకు, కార్మికులకు న్యాయమైన వేతనం లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. రైతులకు వ్యతిరేకంగా 4 నల్ల సాగు చట్టాలను తీసుకురాగా, రైతులుతమ పోరాట పటిమతో తిప్పి కొట్టారన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు ద్రోహం చేశారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి యువతను మోసం చేసిందన్నారు. దేశభక్తి ముసుగులో హిందూ, ముస్లిం ల చిచ్చు పెట్టి యువతలో మత విద్వేషం నింపుతోందన్నారు. యువతను వ్యసనాలకు బానిసలను చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లోయువతను కుటుంబానికి, సమాజానికి పనికి రాకుండా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడే సిపిఐ, ఏఐవైఎఫ్ వైపు యువతను మళ్లించాలని పార్టీ సభ్యులకు, శ్రేయోభిలాషులను కోరారు. మాజీ ఉపసర్పంచ్ కాకం బాలస్వామి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సహదేవ్, సీనియర్ నాయకులు ఎర్రగుంట రాముడు, కాకం రాముడు, కుర్వ హనుమంతు, పరంధాములు, కాకం హరీష్, శంకరయ్య, మాజీ వార్డు సభ్యు డు కట్టెల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ ఏర్పాటు ప్రయత్నాలపై అన్నదాతల ఆగ్రహం..!

## వడ్డీలో దీక్ష చేపట్టిన రైతులు

**న్యాల్ కల్, ఆగస్టు 14, (జనంసాక్షి) :**
ఓ వైపు వర్షాభావం.. మరోవైపు అధిక వర్షం.. నిరాశాజనకంగా పంటల దిగుబడి.. కొరవడిన మద్దతు ధర.. పట్టించుకోని పాలకులు, అధికారులు.. దళారీలతో మోసాలు.. అడపా దడపాగా ప్రకృతి వైపరీత్యాలు.. ఇలా అనేక సమస్యలతో సతమతమైన..? వ్యవసాయాన్నె జీవన ప్రధాన ఆధారంగా జీవనం సాగిస్తుంటే ఉన్నట్టుండి తమ పొట్టకొట్టి పరిశ్రమల ఏర్పాటుకు ఓ వైపు ప్రభుత్వం, మరో వైపు అధికారులు వ్యవసాయ భూములను స్వాధీనం చేసుకోవడం కోసం అనేక విధాలుగా ప్రయత్నాలు చేయడం ఎంత మాత్రం సరికాదని మండలంలోని వడ్డీ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వం, అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం రాత్రి పెద్ద సంఖ్యలో హాజరై గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద సమావేశమై ఫార్మాసిటీ ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలను నిరసిస్తూ దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. పంచ భూతాలను నాశనం చేసే ఫార్మాసిటీ కర్మాగారాల ఏర్పాటు ఎంతవరకు సమంజసమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శతాబ్దాల కాలంగా తమకు జీవన ఉపాధిగా పోషిస్తున్న వ్యవసాయ భూములను స్వాధీనం చేసుకుంటే చూస్తూ ఊరుకోమని..? అవసరమైతే ప్రాణాలు ఇచ్చేందుకైన సిద్ధంగా ఉన్నామని రైతులు స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారులు ఫార్మాసిటీ ఏర్పాటు ప్రయత్నాలను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు ఆనందీశ్వర్, శివరాజ్, శ్రీకాంత్, ఉమేష్, గణపతి, ధనరాజ్, రమేష్, ప్రవీణ్, శంకర్, మారుతప్ప, వీరప్ప, శ్రీకాంత్, రవిలతో పాటు స్వామి వివేకానంద, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## హోటల్లలో నాణ్యత పాటించాలి

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట ఆగస్టు 14(జనం సాక్షి)**
హెూటలలో యాజమాన్యం నాణ్యత పాటించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏం జి కేఫ్, టిఫిన్ అండ్ టీ సెంటర్ బుధవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు శుచి, శుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందించాలని అన్నారు. యువత తమ మనసుకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని వాటిలో ప్రావీణ్యం సాధించి స్వయం కృషితో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులను ఎంజికేఫ్ యాజమాన్యం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, శివరాజ్ పాటిల్, కౌన్సిలర్ లు ఇంద్రమోహన్ గౌడ్, శ్రీనివాస్, విద్యసాగర్ రెడ్డి, నాయకులు వదోని రాజు,కొత్త గొల్ల సోము, జబ్బర్, కేఫ్ యాజమాన్యం పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
15 ఆగస్ట్ 2024

# యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

**పెండింగ్ ఫీజు రీయింబ్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంత రెడ్డి, పుట్ట లక్ష్మణ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (జనం సాక్షి)** యాదాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కాసిరెడ్డి మణికంత రెడ్డి పుట్ట లక్ష్మణులు పేర్కొన్నారు. జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం వస్తువుల అభిలాష్ అధ్యక్షతన భువనగిరి లో జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంత రెడ్డి, లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గా ప్రాముఖ్యత పొందిన యాదాద్రి పుణ్యక్షేత్రం ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి గవర్నమెంట్ డిగ్రీ ,పీజీ కళాశాల లేకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ యూనివర్సిటీ మాదిరిగానే పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఇక్కడ కూడా దేవస్థానం నిధులతో అన్ని వసతులు , కోర్సులతో కూడిన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో డ్రగ్స్ మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని విద్యార్థులు వాటికి బానిసలు కాకుండా ఉన్నత చదువులపై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల వెంటనే విడుదల చేయాలని,యూనివర్సిటీలకు వీసీ లను వెంటనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణికంత రెడ్డి ,లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశంలోనే




మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థి సంఘం బలోపేతం కోసం విద్యార్థులు నడుం బిగించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో ,సంక్షేమ హాస్టల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో వసతి గృహ అధికారులు సమయం పాలన పాటించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మారపాక లోకేశ్వర్, ఆర్ చందు, రామ్ చరణ్, సాయి చరణ్, టీ ప్రవీణ్, శ్రీకాంత్ మండల నాయకులు వినీల్, భారత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ నేతృత్వంలోనే పనిచేస్తాం

- సంఘం బైలప్రకారం ప్రస్తుత కార్యవర్గం ఆధ్వర్యంలోనే ఎన్నికలు నిర్వహించాలి
- ఖమ్మం జిల్లాలోని 8 యూనిట్ల బాధ్యులు, జిల్లా కార్యవర్గం, అన్ని ఫోరంల బాధ్యుల ఏకగ్రీవ తీర్మానం
- అఫ్జల్ హసన్‌పై తప్పుడు కేసులు, మానసిక వేధింపులపై జిల్లా కార్యవర్గం,
- యూనిట్, ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్త కంఠంతో ఖండన
- నూతనంగా ఎన్నికైన కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు అభినందన తీర్మానం
- ఖమ్మంలో టీఎన్జీఓస్ అత్యవసర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు

**ఖమ్మం, ఆగస్టు 14 (జనంసాక్షి):** ప్రస్తుత టీఎన్జీఓస్ కార్యవర్గం పదవీ కాలం ఈ ఏడాది డిసెంబర్ 26వరకూ ఉన్నందున యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ అధ్వర్యంలో ఇదే కార్యవర్గాన్ని పూర్తికాలం పనిచేసేలా సంఘం బైలా ప్రకారం ఎవరైతే అవుట్ గోయింగ్ బాడీ ఉందో అదే కమిటీ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున ప్రస్తుత కార్యవర్గం ఆధ్వర్యంలోనే ఎన్నికలు నిర్వహించాలని ఖమ్మం జిల్లాలోని ఎనిమిది యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గంతో పాటు అన్ని ఫోరంల అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా తీర్మానించారు. టీ ఎన్ జీ ఓ స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన టీఎన్జీఓస్ అత్యవసర కార్యవర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై ఏకగ్రీరవంగా తీర్మానించారు. ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ కు పూర్తిస్థాయి మద్దతు ప్రకటించి, ఆయన ఆధ్వర్యంలోనే పనిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ క్రమంలోనే రెండు రోజుల కిందట టీఎన్జీఓస్‌యూనియన్ లో కనీసం ప్రాథమిక సభ్యత్వం లేని కొందరు టీఎన్జీఓస్ రాష్ట్ర నాయకులతో కలిసి దిగిన ఫొటోలు, అధికారిక ఉత్తర్వులు లేని సమాచారం సోషల్ మీడియాలో వాట్సాప్‌లో షేర్ చేస్తూ ఉద్యోగుల్లో గందరగోళానికి తెరలేపిన విషయాన్ని జిల్లా కార్యవర్గం, అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు తీవ్రంగా ఖండి%శీ%చారు. ఖమ్మం జిల్లాలో టీఎన్జీఓస్‌లో అడహక్ కమిటీ పేరుతో జరుగుతున్న ఎలాంటి ఆధారాల్లేని తప్పుడు ప్రచారాన్ని గురించి కేంద్ర సంఘాన్ని కలిసి వివరించాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత బాడీని పూర్తికాలం కొనసాగించేలా చూడాలని కేంద్ర సంఘానికి వినతి పత్రం సమర్పించాలని జిల్లా కార్యవర్గంతో పాటు అన్నియూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని ఫోరంల అధ్యక్ష, కార్యవర్శులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

**అఫ్జల్ హసన్‌పై తప్పుడు ప్రచారాలకు తీవ్రంగా ఖండన**

ప్రస్తుత టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్‌పై కుట్రపూరితంగా జరుగుతున్న ఆధారాల్లేని తప్పుడు ప్రచారాన్ని టీఎన్జీఓస్ జిల్లా కమిటీతో పాటు అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు తీవ్రంగా ఖండిరచారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్‌పై తప్పుడు కేసులు పెట్టి, అతనితో పాటు అతని కుటుంబ సభ్యులను మానసికంగా వేధించడాన్ని కూడా




సమావేశంతో ఖండించారు. అఫ్జల్ హసన్‌పై కుట్రలకు తెగపడుతున్న కొందరు సంఘ బాధ్యులపై చర్యలు తీసుకోవాలనీ, అడహక్ కమిటీ పేరుతో జరుగుతున్న తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర సంఘానికి విన్నవించాలని తీర్మానించారు. దేవాలయం లాంటి సంఘం కార్యాలయంపై దాడులు చేసినవారు, అడహక్ కమిటీ పేరుతో ప్రచారం చేస్తున్న వారు ఒకటేనని వారి పై చర్యలు తీసుకోవాలని కేంద్ర సంఘాన్ని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానించారు.

**నూతన కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు అభినందన తీర్మానం**

టీఎన్జీఓస్ కేంద్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ మారం జగదీష్, శ్రీ ముజీబ్ హుస్సేనీలకు ఈ సమావేశంలో ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది.. గత రెండు రో జులుగా హైదరాబాద్‌లో జరుగుతున్న ఆల్ ఇండియా స్టేట్ గవర్నమేంటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమావేశంలో కేంద్ర సంఘం తీసుకునే నిర్ణయాలకు జిల్లా తరపున సంఘీ భావం తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి ,జిల్లా కోశాధికారి బాగం పవన్, జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, జాయింట్ సెక్రెటరీ బుద్దా రామకృష్ణ, పురుషోత్తం రెడ్డి నేలకొండపల్లి అధ్యక్ష, కార్యదర్శులు లవణ్, రూరల్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ షేక్ నాగుల్ మీరా, కార్యదర్శి కట్టా నవీన్, రఘునాథపాలెం అధ్యక్ష, కార్యదర్శులు సాయి శిరిణ్మయి, శ్యామ్, వైరా యూనిట్ అధ్యక్షులు శివనాగ స్వప్న, మధిర అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, లక్షణ్‌రావు, కల్లూరు అధ్యక్ష, కార్యదర్శులు సవర్జన్‌పాల్, నరేష్, సత్తుపల్లి అధ్యక్షులు విజయప్రకాష్ , ఐడీఓసీ బాధ్యులు ఎర్రమల్ల శ్రీనివాసరావు, హాస్పిటల్ ఫోరం అధ్యక్షులు ఫిరంగి శ్రీను, అగ్రికల్చర్ ఫోరం బాధ్యులు చంద్రశేఖర్, కార్యదర్శి బంగారయ్య, పోలీస్ ఫోరం అధ్యక్షులు జానకిరామ్, ఇరిగేషన్ మెయింటనెన్స్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, శ్రీనివాస్ , లైబ్రరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజు , ఇమామ్, డిగ్రీకాలేజీ ఫోరం బాధ్యులు గులామ్ అఫ్జల్, విద్యాశాఖ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు యూసుఫ్, నగేష్, వెటర్నరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు జీవన్ బాబు ,సత్యనారాయణ జిల్లా బాధ్యులు రోహిత్, నారాయణప్రసాద్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నాడు కాలువ కోసం పోరాటాలు

**నేడు పాలకులు మరమ్మత్తులు చేయక పూడుతున్నది**

**నమాజ్ పల్లి, ఎర్రంపల్లి, నందనం గ్రామాలకు సాగునీరు అందించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ జిల్లా కార్యదర్శి బాల్‌రాజ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 14 (జనం సాక్షి) :** నాడు కాలువను సాధించడానికి సిపిఎం నాయకత్వంలో పోరాడి పునాది గాని కాలువను సాధించుకున్నామని, మరమ్మతులు చేయక నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాలరాజ్ ధ్వజమెత్తారు. అనేక మంది రైతులు సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటంకు నేడు పాలకులు మరమ్మతులు చేయకపోవడంతో పెద్ద ఎత్తున కాలువ కూడిక పోతుందని,చెత్తా చెదారంతో నిండి గుర్రపు డెక్క ఆకు నీటి ప్రవాహం కి అడ్డంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క మగ్దుంపల్లి దగ్గర అక్రమంగా చెక్ డ్యామ్ గండి పెట్టడంతో నీళ్లు మొత్తం వృధాగా చిన్నేరు వాగులో కి పోతున్నాయి అని అనాజిపురం చెరువుకింది గ్రామాలైన నందనం నవాత్ పల్లి ఎర్రంపల్లి, పైల్వాన్ పురం చెరువులోకి నీళ్లు కాలువ వెంట పోయే పరిస్థితి లేదని దీనివల్ల రైతులు నాటిన పెట్టిన వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెక్ డ్యాం లో అక్రమంగా పెట్టిన గడిని



పూడ్చాలి అని నమాజ్ పల్లి, ఎర్రంపల్లి నందనం గ్రామాలకు రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నమాత్ పల్లి, అనాజిపురం గ్రామ శాఖల ఆధ్వర్యంలో బునాదిగాని కాలువను మోదుగుంపల్లి కత్వ దగ్గర నాయకత్వం కలిసి పరిశీలించారు. ఇప్పటికైనా అధికారులు , స్థానిక శాసనసభ్యులు పట్టించుకోని కాల్వను సాపు చేయాలని, అక్రమ గండిని పూడ్చాలని, కింది ప్రాంత గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, నమాత్ పల్లి సిపిఎం శాఖ కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి, రెండు గ్రామాలకు సంబంధించిన రైతులు సిపిఎం నాయకులు సురుపంగ ప్రకాష్, తోటకూరి మల్లేశం, అయితేరాజు కిష్టయ్య, భీమనబోయిన ముత్యం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిల పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో రామంతపూర్ డివిజన్‌కి చెందిన (పటేల్ సామాజిక వర్గం) నాను ప్రకాశ్, సుజాత కుమార్తె సోనీ వివాహం కోసం పుస్తె, మెట్టెలు, చీర, గాజులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు. కామారెడ్డి జిల్లా పల్వంచ మండలం సింగాయిపల్లి గ్రామానికి చెందిన (గౌడ్ సామాజిక వర్గం) జోడీ రామాగౌడ్ నర్సవ్వ దంపతుల కుమార్తె వెంకట లక్ష్మీ వివాహానికి పుస్తే మట్టెలు చీర గాజులు అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే మట్టెలు చీర గాజులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు కుమార్ నగేష్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తీర్మానాలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు కామ్రేడ్ సుభాష్ లాంబాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కుమార్ జి అధ్యక్షతన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ టిఎన్జీవో కేంద్ర సంఘ యూనియన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సమక్షంలో ముగిశాయి. తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై కింద అంశాలపై తీర్మానించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. పెండింగ్ ఉన్న నాలుగు డిఏను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ, ఉద్యోగుల నిధులతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, తద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందడానికి ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ చెయ్యాలని, పి.ఆర్.సి 2024 వెంటనే అమలు చేయాలని, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ



లైబ్రరీ, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 ద్వారా జీతభత్యాలు చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని ప్రత్యేకంగా పేర్కొన్నారు. మునుపటి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవరించడం ద్వారా బిటిఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు ఇంటి స్థలాల కేటాయింపు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకుబేర్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లు క్లియరెన్స్ చిరునామా, పాత చెల్లింపు పద్ధతిని పరిగణించండి. ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించడానికి సమర్థవంతమైన వేదికలను అందించడానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ల పునర్నిర్మాణం. పింఛనుదారుల ఫిర్యాదులు, అవసరాలను నిర్వహించడానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు. ఉద్యోగులకు ఉపశమనం కలిగించేందుకు ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 10 లక్షల వరకు పెంచాలని తీర్మానించారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియంలో కొత్తగా చేర్చబడిన ఉద్యోగులు, కార్మికులు, రైతుల చట్టబద్ధమైన హక్కులకు విరుద్ధమైన సెక్షన్లను రద్దు చేయాలని టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) జాతీయ కార్యవర్గం ముందు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా.. జాతీయ కార్యవర్గ మండలి ఆమోదించింది.



బుధవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హైదరాబాద్ (జనంసాక్షి) :

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి

**జ్వరాల నియంత్రణకు పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



**భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 14 (జనంసాక్షి) :** జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో తగు సూచనలు చేశారు. మెరుగైన పారిశుధ్యం కల్పించి కల్పించాలని, పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం జ్వరాలు, స్వచ్ఛదనం...పచ్చదనం కార్యక్రమాలపై సమీక్షిస్తూ...చికెన్ గున్యా, డెంగ్యూ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్లను పరిశీలిస్తుండాలని, అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధుల నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, విరివిగా మొక్కలు నాటాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులతో మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, రాపిడ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, ఇంటింటి జ్వర సర్వేలతో జ్వరం కేసుల పట్ల అన్ని వైద్య సహాయక చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి నిల్వలను గుర్తించి ఆయిల్ బాల్స్ వాడాలని, నీటి గుంతలను పూడ్చివేయాలని, దోమ లార్వాను నియంత్రించాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అవసరమైన చోట జ్వర సర్వే చేపట్టాలి

**కాలాల మార్పుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు ఆదేశాలు**

**జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 14 (జనం సాక్షి) :** అవసరమైన చోట జ్వర సర్వే చేపట్టాలని కాలాల మార్పులతో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతుకి జండేగా వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఆయన ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. జ్వరంతో చికిత్స పొందుతున్న వారి వివరాలను, పరీక్షలకు సంబంధించిన కిట్స్, ర్యాపిడ్ టెస్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు కావలసిన మందులు ఉన్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. జ్వరానికి సంబంధించి ఏ ప్రాంతం నుండి ఎక్కువ కేసులు వస్తున్నాయి అనేది గమనించి ఆ ప్రాంతంలో ఆశా, వైద్య సిబ్బందితో ఇంటింటి జ్వర సర్వే చేయాలని, నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ రహీమ్, డాక్టర్ శిరీష ఉన్నారు.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**డీసీపీ కోటిరెడ్డి**




**మేడ్చల్ ఆగస్టు 14 (జనంసాక్షి) :** మేడ్చల్ జోన్ పరిధిలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యల తీసుకోవాలని డిసిపి ఎన్ కోటిరెడ్డి ఆదేశించారు. డిసిపి కోటిరెడ్డి అధ్యక్షతన డీసీపీ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నేరాల నియంత్రణపై పోలీస్ అధికారుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి ఎన్ కోటిరెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం అధికారులందరూ కృషి చేయాలన్నారు. సైదాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు మేడ్చల్ జోన్ డిసిపి పరిధిలో గంజాయి, డ్రగ్స్ పూర్తి స్థాయిలో నిషేధమయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల నియంత్రణకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా క్రైమ్ రేట్ ను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పోలీసు అధికారులు కృషి చేయాలని డిసిపి కోటిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పురుషోత్తం, మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, సిఐలు ఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# ఘనంగా విగ్నేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపన

**హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్**





**కీసర, ఆగస్టు 14 (జనంసాక్షి) :** విగ్నేశ్వరుడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కీసర గ్రామంలోని స్నేహ కాలనీలో విగ్నేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఎన్నికల్లో కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బుధవారం విగ్నేశ్వరుడి విగ్రహా ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కీసర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోల్ల కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది

- మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చు
- దేశ రాష్ట్రవ్యాప్తంగా యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ సమస్య - శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నల్లగొండ బ్యూరో,ఆగస్టు14, (జనంసాక్షి):** మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని" రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్ లో ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా, హాజరయ్యారు.రాష్ట్ర,దేశవ్యాప్తంగా యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని,వాటి బారి నుండి యువతను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని శాసన మండలి చైర్మన్ తెలిపారు.ఒక్కసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని, అందువలన యువత ముఖ్యంగా విద్యార్థులు చదువుకునే వయసులో ఏ రంగంలో ప్రతిభ చాటవచ్చో గుర్తించి ఆలోచించి అటువైపు ప్రయాణించాలని సూచించారు.జీవితంలో ఏది సాధించాలన్న కృషి,పట్టుదల అవసరమని, కష్టపడే ఆలోచన విధానం పై దృష్టి పెట్టాలని, మంచి వారితో స్నేహం చేయాలని,చెడు వ్యసనా లకు ఎవరు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని ఎలాంటి మత్తు పదార్థాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని,ఇందుకు ప్రతి ఒక్కరు సహ కరించాలని ఆయన కోరారు.రెండవ బహుళ జోన్ ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అన్ని దుష్పరిణామాలే అని,యువత మంచిని కోరుకునే వైపు వెళ్లాలని సూచించారు.చెడు వ్యసనాల వల్ల చెడు దారి పడతారని,అలా చేయ వద్దని తల్లిదండ్రులు సైతం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు.గంజాయి పై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికీ, సమాజంలో తల్లిదండ్రులు, అందరూ సహకరించినప్పుడే ఇది సాధ్యమవు తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు.చదువుకునే సమయం లో విద్యార్థులు చదువు పైనే దృష్టి పెట్టాలని, చదువుపై కాకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తు కోల్పోతారని అన్నారు.జిల్లాలో గంజాయి వాడకం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,ఏ ఒక్కరు గంజాయిని వాడవద్దని,గంజాయి వాడడం వల్ల అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని, యువత ఏ ఒక్కరు గంజాయి వాడకుండా చూడాలని, తద్వారా మాదకద్రవ్యాల రహిత నల్గొండగా తీర్చిదిద్దారని కోరారు.జిల్లా ఎస్పీశరథ్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గంజాయి తో పాటు,మత్తుమందుల నివారణలో భాగంగా పోలీస్ యంత్రాంగం ద్వారా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకించి గంజాయి రహిత నల్గొండ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామని,ఈ కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి,అడిషనల్ ఎస్పి రాములు నాయక్ , ఎక్సైజ్ ఎస్పీ సంతోష్,సిఐ లు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

**ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

**గైనకాలజిస్ట్ డాక్టర్లు నియమించాలని పలువురు ఫిర్యాదు..**





**తుంగతుర్తి ఆగస్టు 14 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఆస్పత్రిలోని గదులను, స్టోర్ రూములను, రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం మందుల నిల్వ ఉన్న రూములో రికార్డులను పరిశీలించి ఎంత స్టాక్ ఉందో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని ఒక గైనకాలజిస్ట్ డాక్టర్ నియమిస్తే ప్రసూతి కాన్పులు జరుగుతాయని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణం ఆగిపోయిన విషయం జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు. ఆస్పత్రిలో రక్త పరీక్షలకు వచ్చే రోగాల నుండి సేకరించిన నమూనాలను జిల్లా ఆస్పత్రికి వాహనంపై తీసుకు వెళ్లాల్సి ఉండగా ద్విచక్ర వాహనంపై తీసుకు వెళ్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, తహశీల్దార్ కంటమయ్య, ఎంపీడీవో శేషు కుమార్, ఎంఈవో బోయిని లింగయ్య, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ సి నారాయణ రెడ్డి**





**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 14, (జనంసాక్షి) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.బుధవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు .ఈ సంవత్సరం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని,ఇందుకుగాను స్టేజి, అలంకరణ, వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు, ప్రజలు,మీడియా తదితరులందరికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీట్లు ఏర్పాటు తో పాటు,టెంట్లు, తాగునీరు,ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. వర్షం వచ్చినా ఇబ్బంది కలగకుండా ఉండేలా రైన్ ప్రూఫ్ టెంట్లు వేయాలని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమాలను ఆయన వివరిస్తూ ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ చేస్తారని,పోలీసు గౌరవ వందనం స్వీకరణ,జిల్లా ప్రజలను ఉద్దేశించి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సాధించిన ప్రగతిపై ముఖ్య అతిథి ప్రసంగం,శకటాల ప్రదర్శన,పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంశ పత్రాల పంపిణీ, ఆయా పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ,స్టాల్స్ సందర్శన ఉంటాయని,ఈ కార్యక్రమాలన్నీ నిర్దేశించిన సమయం ప్రకారం పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే విద్యార్థులకు గ్రౌండ్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని,స్టేజిని పూలతో అలంకరించాలని అన్నారు.వేడుకలకు హాజరయ్యే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు.గ్రౌండ్లో తాగునీటితోపాటు,పరిశుభ్రత చూడాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని,కార్యక్రమం ప్రారంభ మైనప్పటి నుండి పూర్తయ్యే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్,ఆర్ డి ఓ రవి,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,సయ్యద్, ముసాబ్ అహ్మద్,డి ఎస్ పి శివశంకర్ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# రోగ నిర్దారణ పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- వైద్యులు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే వారికి రోగ నిర్దారణ పరీక్షలు చేసిన తదుపరి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభత్వ జనరల్ హాస్పిటల్ ని సందర్శించి డాక్టర్లతో సీజనల్ వ్యాధులపై , రోగ నిర్దారణ కేంద్రాల నిర్వహణపై ,ఫార్మసి స్టోర్ , బ్లడ్ బ్యాంక్ కేంద్ర నిర్వహణపై , ఓపి, ఐపి సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విష జ్వరాలు ఎక్కవ మొత్తంలో నమోదవుతున్న సమయం కాబట్టి వైద్యులు అలాగే సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, ఏమైనా అవసరం ఉంటే అదనపు బెడ్లు ఏర్పాటు చేసుకోవాలని,హాస్పిటల్ కి వచ్చే వారికి నాణ్యమైన మెడిసిన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఏమైనా అవసరం ఉంటే వెంటనే తనకు తెలియజేయాలని అన్నారు.తదుపరి బ్లడ్ బ్యాంక్, రోగ నిర్దారణ కేంద్రాలు, జనరల్ వార్డులు,ఎమర్జెన్సీ వార్డులను సందర్శించారు.ఈ సమావేశంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్, రెసిడెన్సీ మెడికల్ అధికారి డాక్టర్ జనార్దన్,డాక్టర్ గిరిధర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ తరుణి, జూనియర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర**

**నల్లగొండ బ్యూరో,ఆగస్టు14,(జనంాక్షి)** ఈ నెల17నుండి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు.బుధవారం ఎల్ ఆర్ ఎస్ పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యాయి.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ ఆర్ ఎస్ పై ప్రతి గ్రామపంచాయతీకి ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ బృందం లో నీటిపారుదల శాఖ ఏఈ,పంచాయతీ కార్యదర్శి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఉంటారని తెలిపారు.బుధవారం జిల్లాలోని15 మండలాల టీములకు శిక్షణ ఇవ్వగా,ఈ నెల16న,16 మండలాల బృందాలకు ఎల్ఆర్ఎస్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ తీసుకున్న బృందాలు17వ తేదీన పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని ఆయన ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారి మురళి,ఈ డి ఎం దుర్గ రావ్,డిటిసిపి లక్ష్మి నారాయణ,ఆర్డీవోలు,డి ఎల్ పి ఓ లు,తహసిల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు,ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్లు,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,ఎంపీఓలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ లెక్చరర్ పోస్టుల కు దరఖాస్తుల ఆహ్వానం..

**ఖమ్మం రూరల్, ఆగస్టు 14 (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో డిగ్రీ విద్యార్థినులకు "కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ"లలో బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్లుగా పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్-గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 16వ తేది సాయంత్రం 4 గంటలలోగా గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (ఎస్.బి.సి.ఇ విద్యాసంస్థల క్యాంపస్, కోదాడ క్రాస్ రోడ్ మద్దులపల్లి) ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ శర్మ తెలిపారు.

# లింగగిరి మేజర్ కాలువ చివరి భూములకు సాగునీరు అందించాలి




**హుజూర్ నగర్ ఆగస్ట్ 14 (జనంసాక్షి):** మండల పరిధిలోని లింగగిరి మేజర్ కాలువ చివరి భూములకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం రైతులతో కలిసి మేజర్ కాలువలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ మేజర్ కాలువ 9 కిలోమీటర్ల పరిధిలో ఆరువేల ఎకరాల పైన సాగునీరు అందించాల్సి ఉందని, హుజూర్ నగర్ పట్టణ ప్రాంతంలో మూడు కిలోమీటర్ల మేర కాల్వలో చెత్తాచెదారం, రాళ్లు నిండుకొని ఉండడంతో కనీసం 6 కిలోమీటర్ల వరకు కూడా నీరురాని పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతాంగం రెండు సంవత్సరాల పైగా నీరు సరిగా రాక పంటలు పండగ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉన్న కాలువలు మరమ్మత్తులు చేయకపోవడంతో చివరి భూముల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు కార్యదర్శులు పాశం వీరబాబు, రేపాకుల మురళి, ప్రజాసంఘాల నాయకులు వట్టెపు సైదులు, పోసనపోయిన హుస్సేన్, శీలం శీను, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి, పంగా వెంకట్, రైతులు చింతల నరసింహారావు, లొడంగి ఎల్లయ్య, తగర్ల నరసింహరావు, కడాల వెంకన్న, బాబు, గోపి, చింతల రామకృష్ణ, జాల సోమరాజు, బండారు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు గోదావరి నీళ్లను తరలించడం తగునా!

**మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ**

**టేకులపల్లి ( జనంసాక్షి):** సీతారామ ప్రాజెక్టు గోదావరి జలాలను, కృష్ణా జలాలు ఉన్న చోటుకే తరలించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగునా అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రోళ్లపాడు ప్రాజెక్టుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం టేకులపల్లి బస్టాండ్ సెంటర్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రతి ఎకరంకు సాగునీరు అందించాలని, ఒక గొప్ప భగీరథ ప్రయత్నాన్ని మొదలు పెట్టడం జరిగిందని, కాని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నీరు ఉన్న చోటికి తిరిగి గోదావరి జలాలను తరలిస్తూ, కొత్తగూడెం జిల్లా నది పరివాహక ప్రాంతాలకు, ఇల్లందు నియోజకవర్గానికి సాగునీరు అందించకుండా రైతులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ఇల్లందు నియోజక వర్గంలో కామేపల్లి, గార్ల మండలాల నుండి కాలువలు పోయినప్పటికీ అక్కడి రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. గతంలో కేసీఆర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ,ఇల్లందు నియోజక వర్గానికి 3220 కోట్లతో డిపిఆర్ ను ఆమోదించడం జరిగిందన్నారు. తదుపరి సీతారామ




నీటి మీద కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఇల్లెందుకు మంజూరు ప్రకటన ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ బేతంపూడి అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు నాయక్, మాజీ ఎంపీటీసీ జాలాది అప్పారావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తేజావత్ రవి, బిఆర్ఎస్ నాయకులు బానోత్ కిషన్ నాయక్, బానోత్ రామా నాయక్, లాలు నాయక్, బాలు నాయక్, బానోతు రవి, జరుపుల లచ్చు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి


**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద గల పోలీస్ పెరడ్ గ్రౌండ్ నందు నేడు జరిగే 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను ఏఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగిస్తారని తెలిపారు.వేడుకలకు వచ్చే స్వాతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అతిథులకు, ప్రోటోకాల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీరు తదితర సౌకర్యాలు వివిధ శాఖల అభివృద్ధిపై ఫోటో ఎగ్జిబిషన్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ శాఖలు ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, జడ్పి సీఈవో అప్పారావు, డీఎస్ఓ మోహన్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీధర్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక రోజు ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంతకాలు..

**నేరేడుచర్ల( జనంసాక్షి):** మండలంలో పెంచికల్ దీన్నే ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఒక రోజు ముందుగానే ఈ నెల 15న వైద్య అధికారి సీతమహాలక్ష్మి హాజరైనట్లు సంతకం చేసి మరో ఇరువురు సిబ్బంది గైహాజరు అయినట్లు మరొకరు సిక్ లివ్ లో ఉన్నట్లు అటెండెన్స్ రిజిస్టర్ లో నమోదు చేసిన సంఘటన జరిగింది.ఈ విషయం విలేకరులకు సమాచారం రాగా ఆసుపత్రిని సందర్శించగా వైద్యాధికారి సీతా మాలక్ష్మి సమయాన్ని కన్న ముందే ఆసుపత్రి నుంచి వెళ్ళిపోయారు.ఈ విషయం పై ఫోన్లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా,ఈ విషయం పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# త్వరలోనే బీఎస్ఎన్ఎల్ 5జీ లాంచ్

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి




**న్యూఢిల్లీ, ఆగస్టు 14 (జనంసాక్షి) :** బీఎస్ఎన్ఎల్ త్వరలోనే తన 5జీ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ముమ్మర ప్రయత్నాల్లో ఉంది. అయితే ఇందుకు తమ నుంచి తగినంత మద్దతు ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా వెల్లడించారు. మార్చి 2025 నాటికి దేశవ్యాప్తంగా 4జీ సేవల రోల్ అవుట్ డెడ్‌లైన్ పూర్తయిన తర్వాత బీఎస్ఎన్ఎల్ తన 5జీ సేవలను6-8 నెలల్లోపు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడైంది. 2025 చివరి నాటికి ప్రభుత్వ ఆధీనంలోని టెల్కోకు 25 శాతం సబ్‌స్క్రైబర్ మార్కెట్ వాటా లక్ష్యంగా నిర్ణయించబడిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో తమ అంతర్గత గడువుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు వారు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 4జీ సైట్‌లు మైనర్ కార్డ్ రీప్లేస్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌తో 5జీకి అప్‌గ్రేడ్ చేయబడతాయని సమాచారం.

కెన్యా, మారిషస్, పాపువా న్యూ గినియా, ఈజిప్టుతో సహా తొమ్మిది దేశాలతో ఇప్పటికే సాంకేతికత ఎగుమతిపై చర్చలు జరిగాయి. ఈ ప్రయత్నం దేశీయ టెలికాం పరికరాల మార్కెట్ కు మేలు చేకూరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గడచిన రెండేళ్లుగా తన 4జీ నెట్‌వర్క్‌ను ప్రారంభించాలని ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ ప్రయత్నిస్తోంది. అయితే పరికరాల సరఫరా, విస్తరణలో నిలిచిపోవడంతో సహా పలు కారణాల వల్ల ఆలస్యమైంది. కానీ 2024 ద్వితీయార్థం నాటికి స్థానిక టెలికాం సాంకేతికతను పరిచయం చేయాలనే ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, యూపీ వెస్ట్, హర్యానా వంటి సర్కిళ్లలో 15,000 4జీ టవర్లను ఏర్పాటు చేసింది. అక్టోబర్ చివరి నాటికి ఈ సంఖ్యను 80,000కి పెంచాలని యోచిస్తోంది. మార్చి 2025 నాటికి 4జీ నెట్‌వర్క్‌లోని లక్ష టవర్లను ఇన్‌స్టలేషన్ పూర్తి చేసే దిశగా ప్రభుత్వం సాగుతోంది. ఈ ప్రాజెక్టును టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, తేజస్ నెట్‌వర్క్స్, ప్రభుత్వ యాజమాన్యంలోని ఐటీఐ 4జీ నెట్‌వర్క్‌ను అమలు చేయడానికి రూ.19,000 కోట్ల విలువైన కాంట్రాక్టులను ఇచ్చింది. క్లౌడ్ ఆధారిత ఆర్కిటెక్చర్‌పై పనిచేసే 4జీ కోర్ టెక్నాలజీ బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్‌కు శక్తిని ఇస్తోందని, మిలియన్ల మంది చందాదారుల భారాన్ని నిర్వహించడానికి పూర్తిగా పరీక్షించబడుతుందని వెల్లడైంది. అయితే బీఎస్ఎన్ఎల్ ఇంత భారీ స్థాయిలో టెక్నాలజీ పునరుద్ధణలతో తిరిగి రావటం తమ వ్యాపారాలపై ప్రభావం చూపుతుందనే ఆందోళనలో జియో, ఎయిర్ టెల్, వొడఫోన్ ఐడియా వంటి ప్రైవేటు ఆటగాళ్లు ఆందోళన చెందుతున్నారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 407 | ₹ 49 |
| వరంగల్ | ₹ 407 | ₹49 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

₹70,310 (24 క్యారెట్లు) | ₹64,450 (22 క్యారెట్లు)

చెన్నై

₹64,450 (22 క్యారెట్లు) | ₹70,310 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹ 88,100

# ఎపిలో సోలార్ పవర్‌కు ప్రాధాన్యం

- ఎన్టీపిసిలో ఎపి ప్రభుత్వం ఒప్పందం
- చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ



**అమరావతి, ఆగస్ట్14 (జనంసాక్షి) :** ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ- ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతో పాటు పొల్యూషన్ తగ్గింపు దిశగా 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తుంది అన్నారు. 300 మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ. 118.27 కోట్ల మేర విద్యుత్ ఆదా అవుతుంది.. 25 ఏళ్లలో రూ.2957 కోట్ల మేర ఆదా కానుంది.. దీంతో పాటు ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గుతుంది అని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లలో 85. 25 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గించగలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

# విపణి

## లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



**ముంబయి, ఆగస్ట్14 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా ఎకనామిక్ డేటా పాజిటివ్‌గా రావడంతో ప్రపంచ మార్కెట్లలో కొంత సానుకూలత నెలకొంది. దేశీయంగా వెలువడిన రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణ గణాంకాలూ పాజిటివ్‌గా నిలిచాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అయిన టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఎల్అండ్‌టీ షేర్లు రాణించగా.. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మెటల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 79,065.22 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా దాదాపు లాభాల్లోనే కొనసాగింది. చివరికి 149.85 పాయింట్ల లాభంతో 79,105.88 వద్ద ముగిసింది. నిఫ్టీ కేవలం 4 పాయింట్లు లాభపడి 24,143.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.80గా ఉంది. సెన్సెక్స్‌లో టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.95 డాలర్లు ఉండగా.. బంగారం ధర మళ్లీ పుంజుకుని ఔన్సు 2,512 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది.

## టాటా షేర్లలో కలకలం..

- హఠాత్తుగా 69 లక్షల షేర్లు అమ్మేసిన ఎల్ఐసీ

టాటా గ్రూప్ కంపెనీ షేర్లంటే దేశంలో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లకు ఎంతో మక్కువ. అందుకే చాలా మంది టాటాలకు చెందిన అనేక లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులను దీర్ఘకాలం కోసం హోల్డ్ చేస్తుంటారు. అవి స్థిరమైన రాబడిని అందిస్తాయని వారి నమ్మకం. అయితే మంగళవారం ట్రేడింగ్ సమయంలో ఒకపక్క మార్కెట్లు నష్టాల బాటలో కొనసాగుతుండగా.. మరో పక్క టాటాలకు చెందిన వోల్టాస్ కంపెనీ షేర్లలో పెద్ద పెరుగుదల కనిపించింది. ఈ క్రమంలో స్టాక్ సరికొత్త 52 వారాల గరిష్ఠ ధర రూ.1599.30కి చేరుకుంది. ఈ క్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వోల్టాస్‌లో తన ఈక్విటీ హోల్డింగ్స్ తగ్గించుకుంది. వాస్తవంగా ఉన్న మొత్తం 22,685,279 షేర్లలో 6,953,996 షేర్లను విక్రయించటంతో వాటాలు 15,731,283 షేర్లకు తగ్గాయి. దీంతో కంపెనీలో తన వాటాను 2.1 శాతం మేర తగ్గించుకోవటంతో అది 4.7 శాతానికి పరిమితం అయ్యింది. వాటాల తగ్గింపు జూన్ 12 నుంచి ఆగస్టు 12 మధ్య కాలంలో జరిగింది. సగటున ఒక్కో వోల్టాస్ షేరును రూ.1,502.931తో బహిరంగ మార్కెట్‌లో లావాదేవీ జరిగింది. ప్రస్తుతం గృహోపకరణాల తయారీ సంస్థ మార్కెట్ క్యాప్ రూ.52,038.24 కోట్లుగా ఉంది. కంపెనీ ఇండియాతో పాటు అంతర్జాతీయంగా ఈపీసీ కాంట్రాక్టర్‌గా ఎయిర్ కండిషనింగ్, ఫ్రీజర్స్, ఎలక్ట్రో-మెకానికల్ ప్రాజెక్టుల వ్యాపారంలో చురుకుగా పనిచేస్తోంది. కంపెనీ మైనింగ్, వాటర్ మేనేజ్‌మెంట్ అండ్ ట్రీట్‌మెంట్, నిర్మాణ పరికరాలు, వస్త్ర పరిశ్రమల కోసం ఇంజనీరింగ్ ఉత్పత్తి సేవల్లో కూడా నిమగ్నమై ఉంది. వోల్టాస్ కంపెనీ జూన్ త్రైమాసికంలో లాభం రెండు రెట్లు పెరిగి రూ.335 కోట్లకు చేరుకుంది. కంపెనీ తొలిత్రైమాసికంలో ఒక మిలియన్ ఏసీ యూనిట్ల అమ్మకాల "మైలురాయి"ని అందుకుంది. అలాగే కంపెనీ ఆదాయం క్యూ1లో రూ.5,000 కోట్లు దాటింది. జూన్ త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వోల్టాస్ ఆదాయం 46.46 శాతం పెరిగింది. 2025 జూన్ త్రైమాసికంలో వోల్టాస్ మొత్తం ఖర్చులు 41.44 శాతం పెరిగి రూ.4,520.40 కోట్లకు చేరుకున్నాయి.

# జాతీయం అంతర్జాతీయం

# ఖనిజ సంపదపై రాయల్టీ వాపస్ చేయాలి

- బకాయిలు తీసుకునే హక్కు రాష్ట్రాలకు ఉంది
- కేంద్రం 12 ఏళ్లలోపు బకాయిలు చెల్లించాలి
- సుప్రీం తీర్పుతో రాష్ట్రాలకు తిరిగి హక్కులు



**న్యూఢిల్లీ, ఆగస్ట్14 (జనంసాక్షి) :** ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే, ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని.. గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ. 70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపజేయాలని కేంద్రం అభ్యర్థించింది.దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైనింగ్ కంపెనీలపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు సుంకాలు వసూలు చేయవచ్చు.

## మండువాస్ భోజనం బాగుంది

- మరోమారు విజయవాడలో రుచి చూసిన వెంకయ్య



**విజయవాడ, ఆగస్ట్14 (జనంసాక్షి) :** మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మంచి భోజన ప్రియుడు. పలు సందర్భాల్లో ఆయనే ఈ విషయం చెప్పారు. విజయవాడలో మండవాస్ హోటల్ చాలా ఫేమస్. వెంకయ్య నాయుడు బుధవారం మండవాస్ హోటల్ వచ్చారు. హోటల్ యజమాని మండవ వెంకట రత్నం సాదరంగా స్వాగతం పలికారు. హోటల్‌లో తెలుగు వంటకాల రుచిని వెంకయ్య నాయుడు చూశారు. అచ్చ తెలుగు వంటకాలను వెంకయ్య నాయుడు ఆరగించారు. 'నాకు ఇంటి భోజనం చాలా ఇష్టం. మండవాస్ భోజనం బాగుందని నా స్నేహితులు చెప్పారు. ఆ రుచి ఆస్వాదిద్దాం అని ఇక్కడికి వచ్చాను. హోటల్ వంటకాలు అద్భుతంగా ఉన్నాయి. మంచి రుచిగా ఉన్నాయి. శాకహారంతోపాటు మాంసాహార వంటకాలు తీసుకున్నాను. సంప్రదాయ వంటలు రుచిగా ఉంటాయి. కొందరు పాశ్చాత్య మోజులో పడి మన ఇంటి వంటలను మరచిపోతున్నారు. ఫాస్ట్ ఫుడ్ వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. యువత సంప్రదాయ వంటలను తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యంగా ఉంటారు అని' వెంకయ్య నాయుడు అభిప్రాయ పడ్డారు.

## తిరుమలలో నిండిన కంపార్ట్‌మెంట్లు

- స్వామివారి దర్శనానికి 18 గంటల సమయం

**తిరుమల, ఆగస్ట్14 (జనంసాక్షి) :** తిరుమల లో భక్తుల రదీ పెరిగింది. శ్రావణమాసాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు. దీంతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 73,246 మంది భక్తులు దర్శించుకోగా 28,133 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.35 కోట్లు వచ్చిందన్నారు.

## కర్నూలు జిల్లాలో టిడిపి నేత దారుణ హత్య

- కళ్లల్లో కారం చల్లి హతమార్చిన దుండగులు

**కర్నూలు, ఆగస్ట్ 14 (జనంసాక్షి) :** జిల్లాలో తెదేపా నేత దారుణహత్యకు గురయ్యారు. పత్తికొండ మండలం హోసూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. తెదేపా నేత వాకిటి శ్రీనివాసులు (45) బుధవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లగా దుండగులు ఆయన కళ్లలో కారం చల్లి దారుణంగా హతమార్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ జయన్న ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు. తెదేపా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. హత్య ఘటనకు దారితీసిన పరిస్థితులను డీఎస్పీతో మాట్లాడారు. నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేకు శ్రీనివాసులు ప్రధాన అనుచరుడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఢిల్లీలో హై అలర్ట్

- ఉగ్ర మూకల హెచ్చరికలతో పోలీసుల అప్రమత్తం
- అడుగడుగునా తనిఖీలు ముమ్మరం



**న్యూఢిల్లీ, ఆగస్ట్14 (జనంసాక్షి) :** దేశ రాజధాని ఢిల్లీలో భద్రతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రకోటపై నుంచి ప్రధాని జెండా ఎగురేసి ప్రసంగించనున్నారు. దీంతో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉగ్ర హెచ్చరికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ వచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలే మని, పంద్రాగస్టు వేడుకల సందర్భంగా భద్రత పటిష్టంగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదుల సంభాషణలను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బయటపడింది. ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతివాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్య్ర వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు కూడా భద్రతా వర్గాల చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపూర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. వీటితోపాటు మూడు బ్యాక్‌ప్యాక్ బ్యాగ్‌లను ఆ ప్రాంతంలో గుర్తించారు. మంగళవారం రాత్రి ఇక్కడి అక్రా అటవీ ప్రాంతంలోని నదీ పరీవాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ మొదలైంది. అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఇటీవల కాలంలో ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నాటో దళాలు వాడే ఎం16ఏ2కు ఇది తేలికపాటి రకం. 2.5 కేజీల బరువు ఉంటుంది. పొట్టి బ్యారెల్‌తో వేగంగా కదలడానికి అనువైంది. 2021లో అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా దళాలు బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వదిలి వెళ్లిపోయారు. వాటిని పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థలైన లష్కరే, జైషేలు తాలిబన్ల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అవి గత కొంత కాలంగా మెల్లమెల్లగా పాక్ నుంచి కశ్మీర్‌లోకి చేరుతున్నాయి.



### శ్రీశైలం జలాశయ పరిసరాల్లో

## చేపలవేట నిషేధం

- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, ఆగస్ట్14(జనంసాక్షి) :** శ్రీశైలం జలాశయ పరిసరాల్లో చేపల వేటపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. చేపల వేట నిషేధకాలం అమలు చేస్తున్నట్లు మత్స్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జులై, ఆగస్టులో చేపల సహజ సంతానోత్పత్తి సమయమని, ఈ సమయంలో శ్రీశైలం జలాశయం, బ్యాక్‌వాటర్స్‌లో చేపల వేట వద్దని ఆదేశించింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల ఆగిపోవటంతో మత్స్యకారులు పుట్టీలపై బయలుదేరి చేపలు వేటాడుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం నిలిచిపోవటంతో సోమవారం ప్రాజెక్టు గేట్లన్నీ మూసివేశారు. దీంతో డ్యాం దిగువన ఉన్న ప్లంజ్‌పూల్‌లో చేపలను పట్టుకునేందుకు కృష్ణాతీరంలోని పాతాళగంగ, లింగాలగట్టు గ్రామాల్లోని మత్స్యకారులు పుట్టీలపై బయలుదేరారు. ప్రాజెక్టు నుంచి దూకుతున్న నీటికి ఎదురెళ్లే పెద్ద చేపలు డ్యాం దిగువన ప్లంజ్‌పూల్‌లోకి చేరతాయి. వీటి కోసమే మత్స్యకారులు వలలతో వేట సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మత్సశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.



# విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన మంత్రికి ఘనస్వాగతం

**శాలువాతో సత్కరించిన మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్**

**మైటీంక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** విదేశీ పర్యటన ముగించుకొని బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి శంషాబాద్ విమానాశ్రయంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు, కొత్తగా పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను విజయవంతంగా ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శీధర్ బాబు తిరిగి హైదరాబాద్ చేరుకున్నారని అన్నారు. పది రోజులపాటు సాగిన పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా విమానాశ్రయంలో వెంకట్రావుపల్లి గ్రామ మాజీ ఎమ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్‌బాబుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ఓటింగ్ ప్రక్రియ..

**ఆర్మూర్, ఆగస్ట్ 13 ( జనంసాక్షి):** పట్టణంలోని కాంతి హైస్కూల్ లో స్కూల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఓటింగ్ పద్ధతి ద్వారా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ స్కూల్ కెప్టెన్, కల్చరల్ ఇంఛార్జి వంటి పదవులకు పిల్లలను ఎన్నుకున్నారు.మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి గారు మాట్లాడుతూ "రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాధాన్యతను, ఓటుకి ఉన్న బలాన్ని, ఓటు వేసే వారికి ఉండే బాధ్యతని పిల్లలకు తొలినాళ్లలోనే పరిచయం చేసే విధంగా ఈ ఎన్నికలను నిర్వహించామని, అలాగే ఈ ఎన్నికల ద్వారా పాఠశాల యొక్క బాధ్యులుగా పిల్లలను నియమించడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలను చిన్నప్పటి నుంచి పెంపొందించి వారికి క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లం సాల్వింగ్ లో నైపుణ్యాన్ని పెంపొందించుకునేలా కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లలందరూ పాల్గొని 100% ఓటింగ్ తో ఎన్నికలను విజయవంతం చేశారు.

# గురుకులాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్వహణ పై రివ్యూ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :** జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ హాస్టల్, రెసిడెన్షియల్ గురుకులాల, కేజీబీవి నిర్వహణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత హాస్టల్ వార్డెన్ లు, గురుకులాల ప్రిన్సిపాల్ లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో పారిశుధ్య నిర్వహణ, విద్యార్థులకు అందించే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ గా ఉండాలని, వర్షా కాలం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈగలు, దోమలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పరిసరాల్లో ఎక్కడ చుక్క నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో ఎక్కడ డార్క్ ఏరియా ఉండవద్దని, ప్రతి చోట లైట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. త్రాగు నీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. హాస్టల్స్ పరిసరాలలో ఎక్కడైనా పాములు, తేలు వంటి విషపు జీవాలు సంచారం ఉందా పరిశీలించాలని, ఒక వేళ ఎక్కడైనా విష జీవులను గుర్తిస్తే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాల వ్యాప్తి అధికంగా ఉన్న నేపథ్యం లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏఎన్ఎం ల ద్వారా విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, గురుకులాలలో అవసరమైన మందులు అందుబాటులో పెట్టాలని , వైరల్ జ్వరాలు లక్షణ గల పిల్లలకు వెంటనే వైద్య సహాయం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలెశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్లు, గురుకులాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి):** కామారెడ్డి కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి ఉపకార వేతనాల పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కేటగిరికి చెందిన ఐదు నుంచి 10వ తరగతి చదువుకునే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు ఎల్ డి ఎం రవికాంత్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డీఈఓ రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలూ నాయక్ చేతులమీదుగా నగదు బహుమతులు అందజేశారు. జిల్లాలో మూడు లక్షల రూపాయలు సి ఎస్ ఆర్ యాక్టివిటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు ఇచ్చామని ఎల్డిఎం రవికాంత్ తెలిపారు. నగదు బహుమతులను పొందిన విద్యార్థులను అభినందించారు. తెలంగాణ నుంచి కామారెడ్డి జిల్లాకు చెందిన క్రీడాకారులు చెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటారు. పిట్లం కు చెందిన తక్కడపల్లి ప్రతిభ, ఐదు బంగారు, వెండి పతకాలు సాధించారు. విజయ రాఘవేందర్ రెండు వెండి పతకాలు పొందారు. ఏషియన్ గేమ్స్ లో ఒకటి, ఇండియన్ ఓపెన్ గేమ్ లో ఒకటి చొప్పున పతకాలు పొందారు. బుధవారం జిల్లా



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన తక్కడపల్లి ప్రతిభ, విజయ రాఘవేందర్ లకు శాలువాలు కప్పి అభినందించారు.



# దేశభక్తిని నింపిన తిరంగ భారీ సైకిల్ ర్యాలీ

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** భారతదేశ స్వాతంత్ర్యం చాలా ఆదర్శనీయమైనదని ఇతర దేశాలకు మార్గదర్శకమని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ , అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి , డా. కెప్టన్ బి. మధుసూధన్ రెడ్డి, ఇతర సంఘ ప్రతినిధులతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్ మైదానంలో ఏర్పాటు చేసినటువంటి తిరంగా సైక్లింగ్ ర్యాలీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దేశం పట్ల విధేయతను ప్రదర్శించడమే కాకుండా దేశానికి అన్ని వేళ్ళల్లో చేయుతనివ్వాలని తెలిపారు. అదే విధంగా సైక్లింగ్ చేయడం చాలా మంచి సాధన అని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని నేడు ఎన్నో దేశాలలో సైక్లింగ్ను ప్రధాన అంశంగా భావించి వనరులను భావితరాలకు సంరక్షిస్తున్నారని చెప్పారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది పైగా పాల్గొని దేశభక్తిని చాటారని వారందరు ఇతరులకు ప్రేరణ అందించారని చెప్పారు. ఈ ర్యాలీ వావిలాలపల్లి కోర్టు చౌరస్తా ఆర్ ఆండ్ బి చౌరస్తా మీదుగా తెలంగాణ చౌక్ వరకు కొనసాగిందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్యర్యంలో నిర్వహింపబడిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురభి వేణుగోపాల్, సభ్యులు ఎమ్. అరవింద్ బాబు, కోచ్లు, క్రీడాకారులు, చాలా మంది ఔత్సహికులు పాల్గొని వారి దేశభక్తిని చాటారు.



# పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనంసాక్షి):** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు కౌన్సిలర్లతో కలిసి బుధవారం చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి దుస్తుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుధ్య కార్మికులైనా మహిళలు, పురుషులకి దాదాపు 140 మందికి దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వేములవాడను పరిశుభ్రంగా ఉంచడానికి కార్మికులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని, వారికి కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా తరపున సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందించడం జరుగుతుందన్నారు.కోవిడ్ వంటి విపత్కర పరిస్థితిలో ప్రాణాలకు సైతం తెగించి మున్సిపల్ కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. మున్సిపల్ కార్మికుల కృషివల్లే మనకు గతంలో దేశస్థాయిలో స్వచ్ఛత అవార్డు రావడం జరిగిందని కార్మికులకు ఇచ్చే ఇతర వస్తువులు సబ్బులు, నూనెలు,ఆప్రాన్స్, గ్లౌజులు,కానీ వారికి త్వరగా అందించే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్,వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు నరాల శేఖర్,గోలి మహేష్,సిరిగిరి చందు,ఇప్పపూల అజయ్,అన్నారం ఉమా శ్రీనివాస్,మేనేజర్ సంపత్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో సంఘం నాయకులు



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా ఎండోమెంట్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుప్రియా ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోల సంఘం నాయకులు. ఈ సందర్భంగా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో టీఎన్జీవోల సంఘానికి చాలా సేవలందించి కరీంనగర్ జిల్లాలో సూపరెండెంట్ గా పదవి భాధ్యతలు నిర్వహించిన సుప్రియ బుధవారం రోజు (ఫుల్ అడిషనల్ చార్జ్) అడిషనల్ కమిషనర్ బాధ్యత చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం కార్యదర్శి రాగి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మిందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల అనిల్ కుమార్, ఉద్యోగులు మారుతి, సత్యనారాయణ, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాదావత్ భాస్కర్ నాయక్ ను సన్మానించిన గిరిజన నేతలు



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనం సాక్షి) :** గిరిజన విద్యార్థి సంఘం నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బాదావత్ భాస్కర్ నాయక్ ను ఘనంగా సన్మానించిన గిరిజన నేతలు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, ధరావత్ తిరుపతి నాయక్, భూక్య తిరుపతి నాయాక్ లు మాట్లాడుతూ... భాస్కర్ నాయక్ అంచలంచలుగా విద్యార్థుల సమస్యల కోసం, గిరిజనుల హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం గిరిజన బిడ్డలు విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ న్యాయం కోసం పోరాడే వ్యక్తిత్వం గల వ్యక్తి భాస్కర్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన సందర్భంగా సంతోషం తెలియజేస్తూ.. జీవితంలో మా అందరి సపోర్ట్ తో ఇంకా ఎన్నో విజయాలు, అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరుకుంటూ మా గిరిజన జాతి తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.



# ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు

**మైటీంక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు 8వ కాలనీలో బీజేపీ నాయకులు బుధవారం వ్యాపార వాణిజ్య సముదాయాల్లో, శిర్కే బస్ స్టాప్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ జాతీయ జెండాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుధీర్ఘమైందని, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పట్టుదలతో ఒక తాటి మీదకి వచ్చి మహాత్మాగాంధీ హింసారహిత నిరసన నుండి భగత్‌సింగ్ నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడ్డారని అన్నారు. భావితరాలు స్వేచ్ఛ గాలి పీల్చేందుకు, ప్రాణాలు సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్న యువకులు, యువతుల జ్ఞాపకాలు మనల్ని ఉద్వేగభరితులుగా మారుస్తాయన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కృతజ్ఞతా భావాన్ని కూడా మేల్కొలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్, మారేపల్లి శ్రీనివాస్, పొట్ల వెంకటి, జంజర్ల శ్రీనివాస్, ఎస్‌కె పాషా, కోటి, అంకం కుమార్, మంద సాయి ప్రణీత్, హరీష్, నారిలు పాల్గొన్నారు.

# బిసి వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనంసాక్షి):** బిసి వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహం సంక్షేమ అధికారి చక్రధర్ ను అభినందించారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల వివరాలను వసతి గృహం సంక్షేమ అధికారి చక్రధర్ ను అడిగి తెలుసుకున్నారు. 58 మంది విద్యార్థులు వసతి గృహం లో ఉంటున్నారని సంక్షేమ అధికారి కలెక్టర్కు తెలిపారు. వసతి గృహం ఆవరణలోకి పాములు, తేళ్ళు వస్తున్నాయా అని అరా తీశారు. ఎలాంటి విష జంతువులు రావడం లేదని సంక్షేమ అధికారి చక్రధర్ చెప్పారు. వసతి గృహంలోని సదుపాయాలు, సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నందున వసతి గృహం సంక్షేమ అధికారి చక్రధర్ ను అభినందించారు. వసతి గృహం లో ఉన్న విద్యార్థులకు జ్వరాలు వచ్చాయా అని అడిగారు. విద్యార్థులు అందరూ బాగున్నారు. ఎవరికి ఎలాంటి వ్యాధులు లేవని సంక్షేమ అధికారి చెప్పారు. అదేవిధంగా ఐకెపి కార్యాలయాన్ని సైతం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. మండల సమైక్య చేపట్టిన కార్యక్రమాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందించామని మహిళలు చెప్పారు. స్వశక్తితో మహిళలు వ్యాపారాలు చేపట్టి ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచించారు. మహిళలు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన గేదెల, చేపలు, కోళ్లు పెంపకం చేపట్టి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఐకెపి కార్యాలయం ఆవరణలో చింత, జామ, నిమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో గోపి, తాసిల్దార్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి ఆస్మా బేగం, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

- ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలపై పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి
- సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు లో బుధవారం రోజు పలు శాఖల అధికారు లతో ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు భద్రతా, స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖతో పాటు, ఫైర్, ఆర్ అండ్ బి , హెచ్.కె.ఆర్, ట్రాన్స్పోర్ట్ శాఖ , ఆర్టిసి , స్మార్ట్ సిటీకి చెందిన ఎంఎస్ ఐ సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కరీంనగర్ లోని ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగు పరచాలన్నారు. సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నగరంలో అవసరమైన చోట్ల మాత్రమే యూ టర్న్ ల ఏర్పాటు వాటి వద్ద సోలార్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. అదే విధంగా రోడ్డు భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు, శాఖల వారీగా అధికారులతో చర్చించారు. శాఖల వారీగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నిశాఖలు సమన్వయం తో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను నియంత్రించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మి నారాయణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి , ఇ.లక్ష్మణ్ ఎస్ఈ.ఆర్ అండ్ బి, భూపతి రెడ్డి, ఆర్టిసి డిప్యూటీ ఆర్ ఎం విజయభాస్కర్, హెచ్ కె ఆర్ జి.శ్రీకాంత్ ,స్మార్ట్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రతినిధి బి. శ్రీకాంత్, ఎం.వి.ఐ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్..

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి..**

**డెంగ్యూ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి..**



**తంగళ్ళపల్లి ఆగస్టు 14 (జనం సాక్షి):** వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయన అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవుట్ పేషంట్ విభాగాలను, ల్యాబ్ , ఫార్మసీ విభాగాలను పరిశీలించి ప్రతిరోజు వచ్చే రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పరివేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో రాజగోపాల్, మెడికల్ ఆఫీసర్ రేఖ, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# బ్రిటీష్ సింగర్‌తో డేటింగ్ చేస్తున్న హార్ధిక్ పాండ్యా..!

**న్యూఢిల్లీ ఆగస్టు 14 (జనంసాక్షి):** భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియాతో డేటింగ్ చేస్తున్నట్లు రూమర్లు వస్తున్నాయి.ఆ ఇద్దరూ తాజాగా దిగిన ఫోటో లొకేషన్ ఒకటిగా ఉండడంతో.. వారి మధ్య రొమాన్స్ నడుస్తున్నట్లు ఊహాగానాలు వ్యాపిస్తున్నాయి. ఇటీవలే పాండ్యా మాజీ భార్య నటాషా స్టాంకోవిక్‌కు బ్రేకప్ చెప్పిన విషయం తెలిసిందే. నాలుగేళ్ల మ్యారేజ్ బాండ్‌కు జూలైలో వాళ్లు వీడ్కోలు పలికారు. అయితే గ్రీస్‌లో ఉన్న ఓ లొకేషన్ నుంచి హార్దిక్‌తో పాటు సింగర్ జాస్మిన్ ఒకే విధమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సింగర్ జాస్మిన్.. బ్లూ కలర్ బికినీ.. బ్లూ షర్ట్‌తో.. ఓ పూల్ వద్ద ఫోటో దిగింది. ఆ ఫోటో బ్యాక్‌డ్రాప్‌లో మైకోనస్ సీనరి కనిపిస్తోంది. స్ట్రా హ్యాట్, ఓవర్‌సైజ్ సన్‌గ్లాసెస్‌తో ఆమె దర్శనమిచ్చింది. అయితే అదే



పూల్ వద్ద ఉన్న వీడియోను హార్దిక్ పోస్టు చేశాడు. క్రీమ్ కలర్ ప్యాంట్, ప్రింట్ షర్ట్, సన్‌గ్లాసెస్‌తో హార్దిక్ వెరైటీ లుక్‌లో ఉన్నాడు. ఫోటోల్లో ఇద్దరి బ్యాక్‌గ్రౌండ్ మ్యాచ్ కావడంతో..ఆన్‌లైన్‌లో ఫ్యాన్స్ ట్రోలింగ్ మొదలుపెట్టారు. బ్రిటీష్ సింగర్, టీవీ పర్సనాల్టీగా జాస్మిన్‌కు గుర్తింపు ఉన్నది. బ్రిటీష్ రియాల్టీ టీవీ సిరీస్ ద ఓన్లీ వే ఈజ్ ఎసెక్స్ లో నటించిన తర్వాత ఆమెకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. మరో వైపు హార్దిక్ పాండ్యా మాజీ భార్య నటాషా ప్రస్తుతం సెర్బియాలో ఉన్నది.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..!

## టాప్-5లో ముగ్గురు మనోళ్లే..!

### నెంబర్-2 ప్లేస్‌లో రోహిత్ శర్మ

ఐసీసీ బుధవారం వన్డే ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ర్యాకింగ్స్‌లో భారత ఆటగాళ్లకు టాప్-5లో నలుగురు భారత బ్యాట్స్‌మెన్లు చోటు దక్కించుకున్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఓ స్థానాన్ని మెరుగుపరుచుకొని రెండో స్థానానికి చేరాడు. ఇక శుభ్‌మన్ గిల్ ఒక స్థానం కోల్పోయి మూడో ప్లేస్‌లో నిలిచాడు. స్టార్ బ్యాట్‌మెన్ విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ బ్యాట్‌తో రాణించాడు. దాంతో వన్డే ర్యాంకింగ్స్‌లో ఓ స్థానానికి మెరుగుపరుచుకున్నాడు. గతేడాది నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమి అనంతరం రోహిత్ తొలి వన్డే సిరీస్‌లో కనిపించాడు. ఇక లంకతో జరిగిన సిరీస్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీతో సహా టీమిండియా బ్యాటర్లు అంతా విఫలమయ్యారు. కేవలం రోహిత్ శర్మ మాత్రమే ఆకట్టుకోగలిగాడు. రోహిత్ మూడు మ్యాచ్‌లు ఆడిన మూడు ఇన్నింగ్స్‌ల్లో 52.33 సగటుతో 157 పరుగులు చేశాడు. వీటిలో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సిరీస్‌ను మాత్రం భారత్ 0-2 తేడాతో కోల్పోయింది. వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ ఆటగాడు బాబర్ అజామ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 824 రేటింగ్ పాయింట్లతో బాబర్ అజామ్ నెంబర్ వన్‌గా కొనసాగుతుండగా.. రోహిత్ 765 పాయింట్లతో టాప్-2లో ఉన్నాడు. ఇక టాప్-20లో భారత బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ 16వ స్థానంలో ఉండగా.. కేఎల్ రాహుల్ ఒక స్థానం దిగజారి 21వ ప్లేస్‌కు చేరుకున్నాడు. బౌలర్ల జాబితాలో లెఫ్టార్మ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ నాలుగో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్ నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ రెండో స్థానం, ఆడమ్ జంపా మూడో ప్లేస్‌లో కొనసాగుతున్నారు. ఇక టీమిండియా ఫాస్ట్‌బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఎనిమిది, మహ్మద్ సిరాజ్.. న్యూజిలాండ్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్‌తో కలిసి తొమ్మిదో ప్లేస్‌లో నిలిచాడు. సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ 12వ స్థానంలో ఉన్నాడు. షమీ చీలమండ గాయంతో బెంగళూరులోని



నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్నాడు. వచ్చే నెల బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో పునరాగమనం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు (మూడు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు) తీసిన వాషింగ్టన్ సుందర్ 10 స్థానాలు ఎగబాకి 87వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా 16వ స్థానంలో ఉన్నాడు. హార్దిక్ పాండ్యా నాలుగు స్థానాలు దిగజారి 26వ స్థానానికి చేరాడు. ఇక టీమ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే 118 రేటింగ్ పాయింట్లతో భారత జట్టు నెంబర్ వన్‌గా కొనసాగుతున్నది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా రెండు, మూడో స్థానాల్లో నిలిచాయి.

# ముగిసిన ఒలింపిక్స్ క్రీడలు..!

## రెజ్లర్ వినేశ్ ఫోగట్ భారత్‌కు చేరుకునేది ఎప్పుడు..?

పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్ ఇప్పటికే ముగిసినా భారత మహిళా రెజర్ల వినేశ్ ఫోగట్ ఇంకా స్వదేశానికి చేరుకోలేదు. వినేశ్ 50 కిలోల విభాగంలో ఫైనల్‌కు చేరుకోగా.. నిర్దేశించిన పరిమిత బరువు కంటే వంద గ్రాములు అధికంగా ఉండడంతో అనర్హురాలిగా ప్రకటించారు. దాంతో తనకు సంయుక్తంగా సిల్వర్ మెడల్ ఇవ్వాలని కోరుతూ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌లో అప్పీల్ చేసింది. అప్పీల్‌పై ఆర్బిట్రేటర్ విచారణ పూర్తి చేయగా.. నిర్ణయం వాయిదాపడుతూ వస్తున్నది. అప్పీల్‌పై నిర్ణయం తీసుకునే వరకు వినేశ్ ఫోగట్ స్వదేశానికి తిరిగి రాకపోవచ్చని సమాచారం. ఫైనల్‌కు ముందు ఎలిమినేషన్‌కు గురైన వినేశ్.. ఆ తర్వాత సోషల్ మీడియా వేదికగా రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. భారత ఒలింపిక్ సంఘం వివరాల ప్రకారం.. భారత కాలమానం



ప్రకారం ఈ నెల 13న మంగళవారం రాత్రి 9.30 గంటలకు అప్పీల్‌పై నిర్ణయం వెలువడాల్సి ఉండగా వాయిదాపడింది. ఈ నెల 16న నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. అప్పీల్‌పై ఏదో నిర్ణయం తీసుకునే వరకు వినేశ్ భారత గడ్డపై అడుగుపెట్టకపోవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా.. ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉష మాట్లాడుతూ.. వినేశ్ ఫోగట్ వ్యవహారంపై ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. బరువును నియంత్రించుకునే బాధ్యత అథ్లెట్‌తో పాటు కోచ్‌దేనని స్పష్టం చేశారు. ఇందులో వైద్య బృందాన్ని తప్పుపట్టడం సరికాదన్నారు. రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, జూడో తదితర క్రీడల్లో బరువు నియంత్రణ అథ్లెట్లతో పాటు వారి కోచ్‌లపై ఉంటుందని ఉష పేర్కొన్నారు. వినేశ్ సెమీఫైనల్లో క్యూబాకు చెందిన యుస్నెలిస్ గుజ్మాన్ లోపెజ్‌ను 5-0తో ఓడించి వినేశ్ స్వర్ణ పతకానికి దగ్గరైంది. బంగారు పతకం కోసం యూఎస్‌కు చెందిన సారా ఆన్ హిల్డెబ్రాండ్‌తో పోరుకు సిద్ధమైంది. స్వల్ప బరువు కారణంగా అనర్హత వేటుపడింది. అంతకు ముందు వినేశ్ టోక్యో ఛాంపియన్ జపాన్‌కు చెందిన యుయి సుసాకిని రౌండ్ ఆఫ్ 16లో ఓడించింది.

# బౌలింగ్ కోచ్‌గా మోర్నే మోర్కెల్



## ధ్రువీకరించిన బీసీసీఐ కార్యదర్శి


**న్యూఢిల్లీ ఆగస్టు 14 (జనంసాక్షి):** టీమిండియా క్రికెట్ జట్టుకు.. బౌలింగ్ కోచ్‌గా మోర్నే మోర్కెల్‌ను నియమించారు. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి జే షా ధ్రువీకరించారు. సౌతాఫ్రికా మాజీ బౌలర్.. గతంలో పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా చేశాడు. ఇండియాలో 2023లో వన్డే వరల్డ్‌కప్ జరిగిన సమయంలో పాక్ బౌలింగ్ కోచ్‌గా మోర్కెల్ ఉన్నాడు. గతంలో అతను ఐపీఎల్‌లోనూ ఆడాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్ల తరఫున అతను ప్రాతినిధ్యం వహించాడు. కొత్త చీఫ్ కోచ్ గంభీర్ నేతృత్వంలో.. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి మోర్కెల్.. కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు.

# రూ. 1.5 కోట్లా.. ఎప్పుడిచ్చారు?

### సాయ్ నివేదికను తప్పుబట్టిన అశ్విని

**న్యూఢిల్లీ ఆగస్టు 14 (జనంసాక్షి):** పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం తనపై రూ. కోటిన్నరకు పైగా ఖర్చు చేసినట్టు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) తన నివేదికలో పేర్కొనడాన్ని బ్యాడ్మింటన్ డబుల్స్ ప్లేయర్ అశ్విని పొన్నప్ప తప్పుబట్టింది. తనకు అందిన సహాయం స్వల్పమేనని తెలిపింది. ఆఖరికి కోచ్ కోసం తాను చేసిన అభ్యర్థనను కూడా తిరస్కరించారని చెప్పింది. తనీషా క్రాస్టోతో కలసి మహిళల డబుల్స్ బరిలో దిగిన పొన్నప్ప ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే ఇంటిముఖం పట్టింది. అయితే, ఒలింపిక్ సైకిల్‌లో భాగంగా ఆమెకు 'టాప్స్' పథకం కింద రూ.4.5 లక్షలు, వార్షిక ట్రైనింగ్, పోటీల కింద రూ. 1.48 కోట్లను ఖర్చు చేసినట్టు సాయ్ తెలిపింది. 'ఆ నివేదిక నన్ను షాక్‌కు గురి చేసింది. వ్యక్తిగతంగా నాకు ఆర్థిక సాయం చేశానని చెప్పడం హాస్యాస్పదం. నా కోచ్‌కు నేనే జీతాలు చెల్లించా. ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తర్వాతే నన్ను టాప్స్‌లో చేర్చార'ని పొన్నప్ప చెప్పింది.

# బంగ్లాతో తొలి టీ20 గ్వాలియర్‌కు తరలింపు



**న్యూఢిల్లీ ఆగస్టు 14 (జనంసాక్షి):** స్వదేశంలో జరిగే రెండు సిరీసల షెడ్యూల్‌లో బీసీసీఐ స్వల్ప మార్పులు చేసింది. అక్టోబరు 6న ధర్మశాలలో బంగ్లాదేశ్‌తో జరగాల్సిన తొలి టీ20 వేదికను గ్వాలియర్‌కు మార్చింది. ధర్మశాల స్టేడియంలో మరమ్మతుల కారణంగా మ్యాచ్‌ను తరలించినట్టు బోర్డు తెలిపింది. ఇక, వచ్చే జనవరిలో ఇంగ్లండ్‌తో సిరీసలో భాగం తొలి రెండు టీ20ల వేదికల్లో పరస్పరం మార్పులు చేసింది. తొలి మ్యాచ్ కోల్‌కతాలో, రెండో మ్యాచ్ చెన్నైలో నిర్వహించే విధంగా షెడ్యూల్‌ను రివైజ్ చేశారు. రిపబ్లిక్ డేను దృష్టిలో ఉంచుకొని వేదికలను మార్పులు చేయాలని కోల్‌కతా పోలీసులు, క్యాబ్ చేసిన విజ్ఞప్తి మేరకు వేదికలను పరస్పరం మార్పులు చేసినట్టు పేర్కొంది.



# బాల్య వివాహాల రహిత జిల్లాగా మార్చాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బచ్పన్ బచావో ఆందోళన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు తో కలిసి సమావేశం నిర్వహించారు. నారాయణపేట ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడాని కి జిల్లాలోని కౌమారదశ బాలలను గుర్తించి బడిబయట ఉన్న బాలలను పాఠశాలలో చేర్పించడం, గ్రామస్థాయిలో బాలిక గ్రూపులు ఏర్పరిచి వారికి శిక్షణ ఇవ్వడం వారికి బాల్యవివాహాలు, బాల కార్మికులుగా మారకుండా ఉండేవిధంగా తయారు చేయాలని మీటింగ్‌లో చర్చించడం జరిగింది. అలాగే బాలల హక్కులు, బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన కల్పించి బాల్యవివాహాల రహిత, బాల కార్మిక రహిత జిల్లాగా నారాయణపేట జిల్లా ఉండాలని కలెక్టర్ కోరడం జరిగింది. వారం లోగా బాలిక మండళ్ల లోని బాలికలకు శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయ డిసిపిఓ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే

### రూ.2 లక్షల పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఆగస్టు 14(జనంసాక్షి):** పార్టీ కోసం పని చేసే వారికీ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. తిమ్మాజీపేట్ మండలంలోని బుద్దసముద్రం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నూకాం నాగరాజు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాస్తు మృతి చెందారు, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందడంతో పార్టీ ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి,ఈరోజు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామా స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా వర్తిస్తుంది అని అన్నారు, ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేట మెడికల్ కళాశాల రోల్ మోడల్‌గా నిలవాలి

### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**నారాయణ పేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా నిలవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో లెటర్ ఆఫ్ పర్మిషన్ వేడుకను ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు.ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తాను కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కొన్ని వారాలలోనే ఎన్ ఎం సి( నేషనల్ మెడికల్ కౌన్సిల్) డిల్లీ బృందం నారాయణపేట మెడికల్ కళాశాల ను పరిశీలించడం జరిగిందని తెలిపారు.మెడికల్ కళాశాల ఏర్పాటులో గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి, ప్రిన్సిపల్ రాంకిషన్ కృషి ఎంతో ఉందని కొనియాడారు.వెనుకబడిన ఈ ప్రాంతంలో కొత్తగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, కళాశాలలో చేరబోయే మొదటి సంవత్సరం విద్యార్థులకు, కళాశాల ఏర్పాటుకు సమిష్టిగా కృషిచేసిన ప్రజా ప్రతినిధులు అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ..తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు మెడికల్ కళాశాల భవన నిర్మాణం కొనసాగుతుండేదని, ప్రిన్సిపల్ కూడా అప్పుడే వచ్చారని తెలిపారు. అయితే మెడికల్ కళాశాల నిర్మాణం ఇంత తొందరగా పూర్తి అవుతుందని, ఎన్ఎంసి క్లియరెన్స్ వస్తుందని తాను ఊహించలేదన్నారు. ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం పెద్ద ప్రాసెస్ అని తాను ఒక మెడికల్ స్టూడెంట్‌గా ఉన్న అనుభవంతో చెబుతున్నానని




అన్నారు. కళాశాల ప్రిన్సిపల్, మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్, టీఎస్ ఎంఐడిసి ఈఈల జోష్ చూసి తాను పాత, కొత్త కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ఒక టీం వర్క్ చేయడం వల్లే కళాశాలకు ఎల్ఓపి వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణపేట మెడికల్ కళాశాలను రాష్ట్రంలోనే రోల్ మాడల్‌గా మార్చేందుకు కృషి చేస్తామన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నియోజకవర్గం పరిధిలోని నారాయణపేట పట్టణంతో పాటు దామరగిద్ద కోయిలకొండ ధన్వాడ,మండలాలకు చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్‌లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పథకాలు మధ్యవర్తులు, దళారులు ద్వారా అందించేవారని, దీంతో అర్హులైన వారికి నష్టం జరిగిందన్నారు.ఆలా జరగొద్దని భావించి అందుకు పార్టీలకతీతంగా విద్య,వైద్య సేవలతో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందాలనే ఆశయంలో తాము పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధిలో తనకు అండగా నిలవాలని ప్రజలను కోరారు.ప్రజలకు వారి కష్ట సుఖల్లో పాలుపంచుకుంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న కూడా కొన్ని వార్త ఛానల్ లు దుష్ప్రచారం చేస్తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేరుగా తనను కలవచ్చని ప్రజలను కోరారు.

### భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

ధన్వాడ మండలం మంది పల్లి గ్రామానికి చెందిన వందమంది భారాస పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు బుధవారం జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు నరహరి,బాల్ రెడ్డి, రవీందర్, విద్యాసాగర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం, సీనియర్ నాయకులు బండి. వేణుగోపాల్, గందే. చంద్రకాంత్, మనోహర్ గౌడ్,మహిపాల్ రెడ్డి,కౌన్సిలర్లు బండి. రాజేశ్వరి, అమీరుద్దీన్, బోయ శరణప్ప జొన్నల్ శుభాష్, యూసుఫ్ తాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ ఆగస్ట్ 14 (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్వహించే నీట్, ఇఏపీ సెట్ శిక్షణ తరగతి గదులను బుధవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జాహన్, నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల నూతనంగా యునైటెడ్ వే మరియు ఆర్ఎస్‌యం హైదరాబాద్ వారు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు అందించిన డబుల్ డెస్క్ బెంచ్‌లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, టిపిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జనంసాక్షి
www.janamsakshi.org
వార్షికోత్సవం
12
ప్రత్యేక అనుబంధం
గురువారం
ఆగష్టు 15, 2024
CELEBRATING 14th Anniversary జనంసాక్షి






























































# ఎందరో వీరుల త్యాగఫలం...భారత స్వాతంత్య్రం



భారత స్వాతంత్య్ర దినోత్సవం ఆగస్టు పదిహేను భారతదేశపు స్వాతంత్య్ర దినోత్సవంగా జరుపుకోబడుతోంది. 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది. దానికి గుర్తుగా, స్వాతంత్య్రానంతరం కేంద్ర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్య్ర దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోంది.ఆగస్టు 15న యునైటెడ్ కింగ్‌డమ్ నుండి దేశం స్వాతంత్య్రం పొందినందుకు గుర్తుగా , భారత రాజ్యాంగ సభకు శాసన సార్వభౌమాధికారాన్ని బదిలీ చేసిన భారత స్వాతంత్య్ర చట్టంలోని నిబంధనలు వచ్చిన రోజున ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవాన్ని భారతదేశంలో ప్రభుత్వ సెలవుదినంగా జరుపుకుంటారు. ప్రభావం. భారతదేశం 26 జనవరి 1950న ( భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు) భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు, భారత రాజ్యాంగం గణతంత్ర దేశంగా మారే వరకు కింగ్ జార్జ్ ఎవి దేశాధినేతగా కొనసాగింది మరియు డొమినియన్ ఉపసర్గ, డొమినియన్ ఆఫ్ ఇండియాను అమలులోకి తెచ్చింది. సార్వభౌమ చట్టం భారత రాజ్యాంగం . స్వాతంత్య్ర ఉద్యమం తర్వాత భారతదేశం స్వాతంత్య్రం పొందింది, చాలావరకు అహింసాయుత ప్రతిఘటన మరియు శాసనోల్లంఘన కోసం భారత జాతీయ కాంగ్రెస్ నేతృత్వంలోని మహాత్మా గాంధీ నాయకత్వంలో రామ్ సింగ్ కుకా నేతృత్వంలోని భారతదేశంలోని ప్రారంభ ఉద్యమాలలో ఒకదాని నుండి ఈ విలువలను స్వీకరించారు.భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారు. 19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి ప్రాభవం తగ్గుతూ వచ్చింది. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్య్ర సంగ్రామం జరిగి దానిలో సిపాయిలు, రాజులు ఓడిపోయాక 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి అయ్యాక దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చింది. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలోనూ, భారతీయ స్వాతంత్య్ర పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్య్రం వచ్చింది.జై భారత్. తేదీ ప్రాధాన్యత :-బ్రిటీష్ ఇండియా ఆఖరు గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ 1948లో నిర్ణీతమైన స్వాతంత్య్ర దినాన్ని ముందుకు జరుపుతూ 1947 ఆగస్టు 15న జరగాలని నిర్ణయించారు. రెండవ ప్రపంచయుద్ధం జపాన్ లొంగుబాటుతో ముగిసిపోయిన రోజు ఆగస్టు 15 కావడంతో భారత స్వాతంత్య్రానికి దానిని ఎంచుకున్నారు బాటన్.లక్షలాది మంది ముస్లింలు, సిక్కులు మరియు హిందూ శరణార్థులు స్వాతంత్య్రం వచ్చిన నెలల్లో కొత్తగా గీసిన సరిహద్దులను ట్రెక్కింగ్ చేశారు. పంజాబ్‌లో , సరిహద్దులు సిక్కు ప్రాంతాలను సగానికి విభజించడంతో, భారీ రక్తపాతం జరిగింది ; బెంగాల్ మరియు బీహార్‌లలో , మహాత్మా గాంధీ యొక్క ఉనికి మత కోపాన్ని తగ్గించింది, హింస తగ్గించబడింది. మొత్తం మీద, కొత్త సరిహద్దులకు ఇరువైపులా 250,000 మరియు 1,000,000 మంది ప్రజలు హింసలో మరణించారు. దేశం మొత్తం స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో, గాంధీ కలకత్తాలో మారణహోమాన్ని అరికట్టడానికి ప్రయత్నించారు. 14 ఆగష్టు 1947న, పాకిస్తాన్ స్వాతంత్య్ర దినోత్సవం నాడు , పాకిస్తాన్ యొక్క కొత్త డొమినియన్ ఉనికిలోకి వచ్చింది; ముహమ్మద్ అలీ జిన్నా కరాచీలో దాని మొదటి గవర్నర్ జనరల్‌గా ప్రమాణ స్వీకారం చేశారు .భారత రాజ్యాంగ సభ ఐదవ సెషన్ కోసం న్యూఢిల్లీలోని రాజ్యాంగ మందిరంలో ఆగస్టు 14న రాత్రి 11 గంటలకు సమావేశమైంది. ఈ సమావేశానికి అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు . ఈ సెషన్‌లో, జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి స్వాతంత్య్రాన్ని ప్రకటిస్తూ ట్రిస్ట్ విత్ డెస్టినీ ప్రసంగాన్ని చేశారు .చాలా సంవత్సరాల క్రితం మేము విధి కోసం ప్రయత్నించాము మరియు ఇప్పుడు మేము మా ప్రతిజ్ఞను పూర్తిగా లేదా పూర్తి స్థాయిలో కాకుండా, చాలా గణనీయంగా రీడీమ్ చేసుకునే సమయం వస్తుంది. అర్ధరాత్రి సమయంలో, ప్రపంచం నిద్రపోతున్నప్పుడు, భారతదేశం జీవితం మరియు స్వేచ్ఛపై మేల్కొంటుంది. ఒక క్షణం వస్తుంది, ఇది చరిత్రలో చాలా అరుదుగా వస్తుంది, ఒక యుగం ముగిసినప్పుడు మనం పాత నుండి క్రొత్తగా అడుగుపెట్టినప్పుడు మరియు చాలా కాలంగా అణచివేయబడిన ఒక దేశం యొక్క ఆత్మ ఉచ్చారణను కనుగొన్నప్పుడు. ఈ గంభీరమైన సమయంలో, మేము భారతదేశం మరియు ఆమె ప్రజల సేవకు మరియు మానవాళి యొక్క ఇంకా పెద్ద కారణానికి అంకితభావంతో ప్రతిజ్ఞ చేయడం సముచితం.

**- చకీలం సునీష,సిద్దిపేట**

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న వేళ..



భరత మాత 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న, తెలియని ఎన్నో భయాందోళన భరిస్తుంది భరతమాత ఇంకా!స్వాతంత్య్ర సమర యోధుల కు, మాతృభూమి స్వేచ్ఛ కోసం మొక్కవోని దీక్ష తో, అంకిత భావం తో ప్రాణత్యాగం చేసిన సాహసవంతులకు మరియు త్యాగధనుల కు నివాళి ని అర్పించే ఒక సందర్భం ఇది. పరాక్రమశాలురైన మన సాయుధ దళాలు, మన అర్ధసైనికోద్యోగులు, మన రక్షకభట సిబ్బంది, మన భద్రత దళాలు- ప్రతి ఒక్కరు తల్లి భారతి ని పరిరక్షించడం లో నిమగ్నులై ఉన్నారు. వారు సామాన్య మానవుని రక్షణ లో తలమునకలై ఉన్నారు. ఈ దినం వారందరి త్యాగాల ను మరియు తపస్సు ను చిత్తశుద్ధి తోను, మన:పూర్వకంగాను స్మరించుకోవలసిన అటువంటి రోజు.మనం అసాధారణమైనటువంటి స్థితి గుండా సాగుతున్నాము. ఈ రోజు న, బాలలు- భారతదేశం యొక్క ఉజ్వల భవిత కు ప్రతీక లుప్రియమైన నా దేశవాసులారా, స్వేచ్ఛ ను వేడుక గా నిర్వహించుకొనే రోజు స్వాతంత్య్ర దినోత్సవం. స్వాతంత్య్ర సమర యోధులందరినీ గుర్తు తెచ్చుకొని కొత్త శక్తి ని పొందే సందర్భం ఇది. కొత్త స్ఫూర్తి కి పొద్దుపొడుపు ఈ రోజు. మనలోని అగ్ని ని, విశ్వాసాన్ని, ఆసక్తి ని ప్రజ్వలింపచేసే దినం ఇది. ప్రత్యేకించి మనం ప్రయాణం సాగిస్తున్న ప్రస్తుత తరుణం లో మనందరం దృఢనిశ్చయం తో నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వచ్చే ఏడాది ఇదే రోజు న మనం స్వేచ్ఛా వాయువులు పీల్చి 78 వ సంవత్సరం లోకి అడుగు పెట్టే సందర్భం లో ఈ రోజు ఎంతో పవిత్రత ను కూడా సంతరించుకొంది. ఆ రకం గా ఇది చాలా గుర్తుండిపోయే సందర్భం. ఈ రోజు న మనందరం, 180 కోట్ల మంది భారతీయులం, రాబోయే రెండేళ్ల కోసం విశేషమైన సంకల్పం తీసుకొని, ప్రతిజ్ఞ చేయాలి. భారతదేశం యొక్క స్వాతంత్య్రపు 78 వ వార్షికోత్సవ వేడుకలు పూర్త? అయ్యే నాటికి ఆ ప్రతిజ్ఞలు అన్నీ నెరవేరడాన్ని మనం కనులారా చూడాలి. ప్రియమైన నా దేశవాసులారా, మన పూర్వులు అకుంఠిత కట్టుబాటు, చెక్కు చెదరని సమగ్రత, తపోదీక్ష, పునరుజ్జీవం, త్యాగభావం లతో దేశమాత విముక్తి కోసం పోరాడారు. భారత మాత కోసం వారందరూ ప్రాణాలు పణం గా పెట్టిన ఆ క్షణాన్ని మనం ఎప్పుడూ మరచిపోకూడదు. వారందరూ దీర్ఘకాలం పాటు బానిసత్వం లో మగ్గిన రోజుల ను, ప్రత్యేకించి స్వాతంత్య్రం కోసం కనీసం ప్రయత్నం చేయలేని చీకటి ఘడియల ను, మనం విస్మరించ కూడదు. జాతి ని బానిసత్వ శృంఖలాల నుండి విముక్తం చేసేందుకు ముందంజ వేయని భారతీయుడు ఒక్కరు కూడా లేరంటే అతిశయోక్తి కాదు. వారంతా బానిసత్వం పై మడమ తిప్పని పోరాటాన్ని మొదలుపెట్టి, ఈ రోజు కోసం ఎన్నో త్యాగాలు చేయడానికి కూడా వెనుకాడలేదు. ఎందరో త్యాగధనులైన యువకులు వారి జీవితాల ను జైళ్ల కే అంకితం చేశారు. ఎందరో జీవితం లో వారు సాధించాలనుకున్న కలల ను కూడా వెనుకకు నెట్టివేసి ఉరికంబాల కు వేలాడారు. వారంతటఁ వారు జాతి కోసం బలి పెట్టుకొన్న గౌరవనీయులైన ఆ అమర వీరులందరికీ నేను అభివాదం చేస్తున్నాను. నిజం గా ఎంత ఆశ్చర్యం! ఒకవైపు దేశం ప్రజా ఉద్యమాల దశ లో పయనిస్తుంటే మరో వైపు సాయుధ తిరుగుబాటులు దద్దరిల్లుతున్నాయి.పూజ్య బాపూ నాయకత్వంలో మహోన్నతమైన జాతీయ చైతన్యం రగులుకొని ప్రజా ఉద్యమం గా మారింది. అది స్వాతంత్య్ర పోరాటాని కి కొత్త దిశ ను కల్పించింది. దానితోనే మనందరం ఈ రోజు న ఇంత ఆనందోత్సాహల తో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ను నిర్వహించుకొనేటటువంటి భాగ్యాన్ని పొందాము. స్వాతంత్య్ర పోరాటం సమయంలోనే సమాజం లో ప్రజ్వరిల్లిన ఈ తిరుగుబాటు జ్వాల లు ఆర్పి వేసేందుకు, మన మాతృభూమి లో చైతన్య స్ఫూర్తి ని చల్లార్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. భారత సంస్కృతి, సంప్రదాయం, ఆచారం, చారిత్రక ఔన్నత్యాల ను నాశనం చేసే ప్రయత్నాలు అనేకం జరిగాయి. ఇందుకోసం సామ దాన భేద దండోపాయాల ను ఉపయోగించిన, అవి పతాక స్థాయి కి చేరిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సూర్యుడు ఉన్నంత కాలం చంద్రుడు కూడా మనుగడ సాగిస్తాడన్న స్ఫూర్తి తో, అపారమైన అంతర్గత విశ్వాసం తో పలువురు ఇక్కడ కు వచ్చారు. అయితే ఉక్కు సంకల్పం తో వాటన్నిటినీ మట్టి కరిపించడమైంది. దేశం బహుళ గుర్తింపు లు, కీర్తి ప్రతిష్ఠ లు, భాష లు, మాండలికాలు, ఆహారాలు, దుస్తులు, సంస్కృతుల పేరు తో విడిపోయిందని వారందరూ విశ్వసించారు. ఇన్ని విభిన్నత లు గల దేశం ఏ శక్తి కీ వ్యతిరేకం గా ఏ రోజూ నిలవలేదన్న అపోహ లో వారందరూ ఉన్నారు. కానీ వారందరి లోని ఆత్మ ను, దేశవాసుల నాడి ని, వారందరి ని ఏకీకరించే ఏకీకృత శక్తి ని వారు గుర్తించలేకపోయారు. స్వాతంత్య్ర కాంక్షతో ఈ శక్తి పూర్తి గా వెలుగు లోకి వచ్చినప్పుడు భారతదేశం బానిసత్వ శృంఖలాల నుండి విజయవంతం గా బయటపడగలిగింది.విస్తరణవాదులు అన్ని భౌగోళిక ప్రదేశాలలో అడుగు పెట్టి ఆధిపత్యం, అధికారం సాధించినా మన భారత స్వాతంత్య్ర ఉద్యమం తో ప్రపంచం లోని స్వతంత్ర శక్తులన్నీ ఉత్తేజితమై ఈ శక్తుల కు వ్యతిరేకం గా నిలచాయి. భారతదేశం స్వాతంత్య్ర పోరాటానికి ఒక స్తంభం గా నిలిచింది. స్వతంత్ర కాంక్ష ను రగిలించింది.78 సంవత్సరాలుగా భారత దేశము ఎంతో పురోగతిని సాధించింది,ప్రపంచం మొత్తం మీద స్వాతంత్య్ర పోరాట సమయం లో భారతదేశం సంపూర్ణ ఐకమత్య బలం, సంఘటితత్వం, మహోజ్వలమైన భవిష్యత్తు ను సాధించే సంకల్పం, కట్టుబాటు, స్ఫూర్తి తో తలెత్తుకుని నిలబడింది.

**- వీరవెల్లి శ్రీలత. ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ నేరేడుచర్ల**

# బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి విముక్తి..



ఈ ఆగస్టు 15బిష్ట్ర కి మన భారత దేశం బ్రిటీష్ వలస పాలన నుండి స్వతంత్రం పోంది 76 సంవత్సరాలు పూర్తవుతుంది. 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోడానికి దేశమంతా సిద్దమౌతుంది. ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశం లోనే కాదు ప్రపంచ వ్యాప్తం గా ఉన్న భారతీయులంతా వైభవంగా జరుపుకుంటారు . దాదాపు రెండూ దశాబ్దాల తర్వాత బ్రిటిష్ వారి నుండి విముక్తిని సాధించిన పెట్టిన నాయకులు, ఇందుకు తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాలు గుర్తు చేసుకునే రోజూ ఇది. భారత జాతికి విముక్తిని కల్పించడానికి ఎంతో మంది భారతీయులు బ్రిటిష్ వారి తూటాలకు నేలకొరిగారు. మారేంతో మంది భారతీయులు నిరాహార దీక్ష చేశారు . త్యాగడునుల వీరత్వానికి బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయారు . ఎంతో మంది భారతీయుల త్యాగ ఫలమే ఈ రోజు భారతీ?యులందరు కలిసి సంతోషంగా జరుపుంటున్న వేడుక. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆగస్టు 15 వ తేదీ న ప్రతి సంవత్సరం ఎర్ర కోట మీద మన జాతీయ జెండా రెపరెప లేదుతూ వస్తుంది. జెండా లో ఉన్న ఒక్కో రంగు ఒక్కో విషయాన్ని తెలియజేస్తుంది . కాషాయ రంగు దేశ పటిష్టతకు , ధైర్యానికి ప్రతీకగా నిలిస్తే, మధ్యలో ఉండే తెలుపు రంగు శాంతిని సూచిస్తుంది . కింద ఉండే ఆకుపచ్చ రంగు దేశ ప్రగతికి సూచికగా నిలుస్తుంది. ఇక మధ్యలో ఉండే అశోక చక్రం ధర్మాన్ని సూచిస్తుంది . భారత జాతీయ పతాకాన్ని త్రివర్ణ పతాకం, మువ్వన్నెల జెండా అని కూడా పిలుస్తారు . ఈ జెండా లో కాషాయం , తెలుపు , ఆకుపచ్చ రంగులు సమానమైన నిష్పత్తి లో ఉంటాయి. మధ్యలో 24 ఆకులతో ఆకాష నీలం రంగులో అశోక చక్రం ఉంటుంది. కాగానే భారతీయ జాతీయ పతాకాన్నిరూపొందించింది మన తెలుగు వాడైన పింగళి వెంకయ్య . ఆయన రూపొందించిన జెండానే ఇప్పటికి మనం వాడుతున్నాం . యే దేశమేగినా ఎందుకు కాలిడినా, యే పీఠమెక్కినా, యెవ్వరేమనినా, పొగడరా నే తల్లి భూమి భారతిని,. నిలపరా నే జాతి నిండు గౌరవము . మాతృ భూమి కోసం తన ధన , మాన, ప్రాణాలను త్యాగం చేసిన భారత మాత ముద్దుబిడ్డలకు వందనం పాదాభి వందనం అని ఎన్ని సార్లు అనుకున్న తప్పులేదు . భారతీయతను భాద్యతగా ఇచ్చింది నిన్నటి తరం . భారతీయతను బలంగా మార్చుకుంది నేటి తరం . భారతీయతను సందేశంగా పంపుదాం ఇప్పటి మనం తరం తరం. . నింగి కెగిసిన స్వరాజ్య నినాదం, రెప రెప లాడిన త్రివర్ణ పతాకం, సకల భారతావనికి ఆనంద సంబరం..మన భారతీ?యులందరికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు

**- విమలారెడ్డీ, నాగోల్ హైదరాబాద్**

# కిడ్నాప్ కథ సుఖాంతం

- **16 గంటల్లో చేదించిన జిల్లా పోలీసులు**
- **కిడ్నాపర్ అరెస్ట్**
- **వివరాలు వెల్లడించిన ఎస్పీ అశోక్ కుమార్**



**ఇబ్రహీంపట్నం,మెట్‌పల్లి ,ఆగస్టు 14,(జనంసాక్షి):** మంగళ వారం సాయంత్రం మెట్ పల్లి పట్టణంలో ని దుబ్బావాడ లో సాయంత్రం 2 వయస్సు గల అబ్బాయి, తన అక్క వయస్సు:7 సం,, తో పాటు ఉండగా పల్సర్ బైక్ పై ఒక గుర్తు తెలియని వ్యక్తి, మొఖానికి మస్కు ధరించి వచ్చి బాలుడి అక్కకు రూ.20 ఇచ్చి ఎదైన కొనుక్కొని తినుమని పంపి, అట్టి బాలుడిని బైక్ పై ఎక్కించికొని అక్కడి నుంచి పారిపోగా, అట్టి బాలుని అక్క తన తమ్ముని వద్దకు రాగ తన తమ్ముడుని బైక్ పై ఎక్కించుకొని పారిపోవడం చుసి వెంటనే తన తల్లి దండ్రుల వద్దకు వచ్చి జరిగిన విషయం చెప్పడం జరిగింది.డయల్-100 ద్వార అట్టి బాలుని తల్లిదండ్రులు మేట్ పల్లి పొలిస్ స్టేషన్ కు సమచారం ఇచ్చి, సంఘటన గురించి పిర్యధు చేయగా, పొలిస్ వారు కేసు నమొధు చేయటం జరిగింది.వెంటనే జిల్లా ఎస్పి అశోక్ కుమర్ ఆదేశాల మేరకు మేట్ పల్లి డీఎస్పీ ఉమ మహేశ్వర్ పర్యవేక్షణ లో మెట్పల్లి సి ఐ నిరంజన్ రెడ్డి, కొరుట్ల అఎ ః.సురెష్ మరియు అఊా అఎ లక్ష్మి నారయణ, మెట్పల్లి ఇబ్రహింపట్నం, మల్లపూర్ లకు చెందిన చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు ూఎ లు మరియు స్పెషల్ పార్టి సిబ్బంది లను 6 బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ అయిన బాలును గురించి మరియు నిందితుని గురించి గాలింపు చర్యలు చేపట్టారు. ఈరోజు మద్యహ్నం 2 గంటల సమయం లో వెంకట్రావు పెట్ శివారు లో ఒక వ్యక్తి బైక్ పై బాలున్ని తీసుకవెల్లుతుండగా, పొలిస్ వారు అతనిని పట్టుకొని బాలుడిని సురక్షితంగా తీసుకొనిరావడం జరిగింది. 16 గంటలలో కిడ్నప్ కేసును ఛేదించిన పొలిస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అశోక్ కుమర్ ఐపీఎస్ అభినందించారు. ఇట్టి సమవేశం లో మేట్పల్లి ఆఖ అయిన ఉమ మహేశ్వర్, మెట్పల్లి అఎ నిరంజన్ రెడ్డి, కొరుట్ల అఎ ః.సురెష్ మరియు అఊా అఎ లక్ష్మి నారయణ, మెట్పల్లి ఇబ్రహింపట్నం, మల్లపూర్ లకు చెందిన చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు ూఎ లు మరియు స్పెషల్ పార్టి సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవకుడికి జాతీయ స్థాయి అవార్డు

**చేగుర్తి గ్రామనివాసి గాలిపెల్లి రవీందర్**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** ఢిల్లీలో న్యాయశాఖ సాధికారిక మంత్రి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన కరీంనగర్ జిల్లా యువకుడు గాలిపెల్లి రవీందర్. కరీంనగర్ జిల్లా చేగుర్తి గ్రామానికి చెందిన సమాజ సేవకుడు గాలి పెల్లి రవీందర్ , అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీ లోని భారతీయ విద్యాపీఠం యూనివర్సిటీ ప్రాంగణంలో సోమవారం కేంద్ర న్యాయశాఖ సాధికారిక శాఖ మంత్రి రాందాస్ అత్వాలే, భారతీయ విద్యాపీఠం, ఆల్ ఇండియా యూత్ టీం జినీత్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ కల్చరల్ మేనేజర్ మితాలి కంబ్లి చేతుల మీదుగా జాతీయ స్థాయి ఎక్సెన్స్ అవార్డును అందుకున్నారు. కరోనా కాలంలో కరీంనగర్ మండలంలోని ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తూ.. అండగా నిలిచారు. కరోనా కాలంలో గాలి పెల్లి రవీందర్ కు ఆపద్బాంధవ రాష్ట్రస్థాయి అవార్డు కూడా లభించింది, ఎన్ఎస్ఎస్ జిల్లా స్థాయి శిబిరాల్లో సైతం జిల్లా స్థాయి అవార్డులను పొందాడు, రక్తదాన శిబిరాల్లో తన రక్తాన్ని దానం చేసి ఆదర్శంగా నిలిచాడు, తన సేవను గుర్తించి గాలి పెల్లి రవీందర్ కు ఢిల్లీలో జాతీయస్థాయి ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. గాలిపెల్లి రవీందర్ మాట్లాడుతూ... నా సేవలను గుర్తించి ఇచ్చిన ఈ అవార్డు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాతీయ స్థాయి అవార్డు నాకు ఇంకా బాధ్యతలను పెంచాయన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల సేవా దృక్పథం కలిగి ఉండాలి అని నా సేవరంగంలో నాకు సహకారం అందిస్తున్న పురుమల్ల శ్రీనివాస్, డా. ప్రకృతి ప్రకాష్ , భాష వేణి మల్లేశం, సంపత్, అంజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. చేగుర్తి గ్రామానికి చెందిన గాలి పల్లి రవీందర్ కు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్ అరుణ రాజయ్య , మాజీ మూల వెంకటేశం డా.చంద్రయ్య, ఉప సర్పంచ్ గాండ్ల కె.దామోదర్, కె. పద్మ సురేష్ , నాగి శేఖర్, తోట తిరుపతి, విజయ అంజయ్య, బలుసుల శ్రీనివాస్, డా .చందు, మంద తిరుపతి, డా.మనోహర్, ఎంపిటిసి ఎలకపల్లి స్వరూప మోహన్, కరకూరి రమేష్ , పలు సంఘాల నాయకులు హర్షం వ్యక్త చేశారు.



## రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు సన్మానం.

**జమ్మికుంట (జనంసాక్షి):**జమ్మికుంట మండల నూతన తహసిల్దార్ గా ఇటీవల రమేష్ బాబు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం పట్టణ, రూరల్ రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు మొలుగూరి మొగిలి, పంజాల లింగమూర్తి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.రేషన్ డీలర్లు రాజకుమారి, ఉమాదేవి, కే పద్మ ,రాజమణి, ప్రభాకర్, శ్రీదేవి, సరళ, జయలక్ష్మి ,సమ్మయ్య ,మొగిలి, రాజు, అయిత దయాకర్ ,సుప్రియ, వెంకటేశ్వర్లు, రమాదేవి, మిర్జా మోయిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా వన భోజనాలు సంతోషదాయకం

**ముస్తాబాద్ ఆగస్టు 14 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య కుల సంఘ సభ్యులు అందరూ కలిసి కుటుంబ సమేతంగా శ్రావణ మాసంలో పెద్దమ్మ పోచమ్మ మైసమ్మ దేవాలయం వద్దకు వనభోజనాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకుని అందరం కలిసి ఒకే చోట భోజనం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారన్నారుఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు బిక్షపతి శ్రీనివాస్ రాజు రమేష్ విజయ్ కుమార్ సంతోష్ నగేష్ శ్రీకాంత్ చంద్రం చంద్రం సభ్యులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు పెంచి భావితరాలకు ఆదర్శంగా నిలవాలి



**రాయికల్ ఆగస్టు14 (జనంసాక్షి):** మొక్కలు పెంచి భావితరాలకు ఆదర్శవంతంగా నిలవాలని జగిత్యాల ఎలక్ట్రికల్ డిఈ రాజరెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో లైన్ ఇన్స్పెక్టర్ గన్నే మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్స కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించడం మనందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. పర్యావరణం-ప్రగతిని సమన్వయం చేసుకొని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మొక్కలు పెంచడంతో వర్షాలు పరిశుభ్రత స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.అనంతరం గన్నే మల్లారెడ్డి చేస్తున్న సేవలను కొనియాడి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఏడీఈ హరీష్, రాయికల్ ఏఈ అర్జున్,లైన్ ఇన్స్పెక్టర్ గన్నే మల్లారెడ్డి, లైన్మెన్ గంగారెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్ నారాయణ, జూనియర్ లైన్మెన్లు ఎస్. శ్రీనివాస్,జ ూ.శ్రీనివాస్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొ న్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**- నిర్వహించిన ఎస్సై తోట తిరుపతి.**



**వీణవంక(జనంసాక్షి):**మండలంలోని పలు ప్రభుత్వ హైస్కూలలో డ్రగ్స్ వాడటం వల్ల విద్యార్థులకు కలిగే నష్టాలు.నివారించే అనే అంశంపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలు చల్లూర్ హైస్కూల్ ఎన్ నికిత.ఘనముకుల హై స్కూల్ జి అభి వర్ధన్. ఘన్ముకుల మోడల్ స్కూల్ హర్షిత.మామి దలపల్లి హై స్కూల్ వైష్ణవి. వీణవంక హై స్కూల్ వినోద్ లకు జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడమైనది.వారు మాట్లాడుతూ వీణవంక మండల పరిధిలో గల యువతీ యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండవలెనని విద్యార్థులు సన్మార్గంలో నడవాలని దేశ భవిష్యత్తుకు యువత తోడ్పడాలని ఆశాభవాన్ని వ్యక్తం చేసినారు.వారి వెంట ఎస్సై తోట తిరుపతి.తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం..

గోదావరిఖని, జనంసాక్షి :ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం తెలంగాణ ఓపెన్ స్కూల్లో 2024-25 సంవత్సరానికి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడం ప్రారంభమ య్యాయి.ఆగస్టు 8 నుంచి సెప్టెంబరు10వరకు అపరాధ రుసుం లేకుండా ధరఖాస్తు చేసుకో వాలని సమన్వయకర్త నాగేశ్వర్‌రావు తెలిపారు.పెదపల్లి జిల్లా డిఇవో మాధవి బుధవారం గోడ పత్రికను ఆవిష్క రించారు.చదువు మద్యలో ఆపి, వివిధ కారణాలతో చదువులను కొనసాగించలేని వారు, అంగన్‌వాడి మహిళలు, ఆశావర్కర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొ న్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గోదావరిఖని ప్రిన్సిపాల్ యం.సంజీవయ్య, సమన్వయకర్త పి.రాజారెడ్డి ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త నాగేశ్వరరావు తెలిపారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికై సహకరిస్తా...

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ**



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :మెరుగైన సమాజం కొరకు కృషి చేస్తున్న శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు తన వంతు సహకారం అందజేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పాలక మండలి సభ్యులు కలిసి పాఠశాల అభివృద్ధి కొరకు సహాయ, సహకారాలు అందజేయాలని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. దీనిపై వెంటనే స్పందించిన బండి సంజయ్ మెరుగైన సమాజం కొరకు కృషి చేస్తున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు తన వంతు సహకారం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ - దేశవ్యాప్తంగా శ్రీ సరస్వతీ శిశు మందిరాలను నిర్వహిస్తోంది. విద్యాభారతి అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా సుమారు176 పాఠశాల లు నిర్వహింపబడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 10 పాఠశాలలను సీబీఎస్సీ నామ్స్ ప్రకారం అంతర్జాతీయ పాఠశాలలుగా తీర్చిదిద్దుటకు సంకల్పించినారు. అందులో కరీంనగర్ శిశు మందిర్ పాఠశాలకు కూడా చోటు లభించడం విశేషం. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యాపీఠం పాలక మండలి సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పాఠశాల సహకార్యదర్శి కొండా గంగాధర్, సభ్యులు తాటి రాజేశ్వర్ రావులు పాల్గొ న్నట్లు ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# ఆర్‌జీ-1 ఏరియాలో '(గ్రీవెన్స్-డే'..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కంపెనీ వ్యాప్తంగా నిర్వహిస్తున్న '(గివెన్స్-డే' కార్యక్రమాన్ని ఆర్‌జీ-1 ఏరియాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింగరేణి డైరెక్టర్ (పా అండ్ ఆపరేషన్స్) యన్.వి.కే. శ్రీనివాస్ హాజరయ్యారు.సింగరేణి ఆర్జీ-1,2,3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల యన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి '(గివెన్స్-డే' చేపట్టారు.గ్రివెన్స్-డే ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ సమావేశ హాల్‌లో చేపట్టారు.ఈ సందర్భంగా డైరెక్టర్ (పా అండ్ ఆపరేషన్స్) యన్ .వి.కే. శ్రీనివాస్ ఆర్‌జీ-1 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన ఇన్సెంటివ్, అనారోగ్య సమస్యలు, బేసిక్, క్వార్టర్ సమస్యలు, (ట్రాన్స్‌ఫర్, ఇంక్రిమెంట్ తదితర సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడారు.సమస్యలు పరిశీలించి పరిష్కారం చూపుతామని డైరెక్టర్ (పా అండ్ ఆపరేషన్స్) యన్.వి.కే.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 ఏరియా జీఎం, నోడల్ ఆఫీసర్ డి.లలిత్‌కుమార్, ఆర్‌జీ-2 జీఎం ఎల్.వి.సూర్య నారాయణ, ఆర్జీ-3 జియం సుధాకర్‌రావు, అడ్రియాల జియం వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, సీనియర్ పిఒ శ్రావణ్‌కుమార్, ఆంజనేయులు, కిరణ్ రాజ్‌కుమార్ ఆర్‌జీ రీజియన్ అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
# వార్షికోత్సవం

జనంసాక్షి
www.janamsakshi.org

14

ప్రత్యేక అనుబంధం
గురువారం
ఆగష్టు 15, 2024

CELEBRATING 14th Anniversary జనంసాక్షి


## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

హుస్నాబాద్ మండల ప్రజలకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కాకంటి వీణాదేవి డా॥ రవీందర్ — 1 వ వార్డు కౌన్సిలర్
బోజు రమాదేవి,రవీందర్ — 2 వ వార్డు కౌన్సిలర్
మ్యాదరబోయిన వేణుయాదవ్ — 8వ వార్డు కౌన్సిలర్
దాడ్డి శ్రీనివాస్ — 11 వ వార్డు కౌన్సిలర్
బొజ్జ హరీశ్ — 19వ వార్డు కౌన్సిలర్
మిర్యాల రమేష్ — 18వ వార్డు కౌన్సిలర్

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

రామడుగు మండల ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,
పాత్రికేయులకు,పాఠకులకు,
ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎం.డి.షాబుద్దీన్
రామడుగు

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

రుద్రంగి మండల ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,
పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గంగాధర్
జనంసాక్షి రిపోర్టర్ రుద్రంగి

---

వేములవాడపట్టణ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,పాత్రికేయులకు, పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మాజీ సర్పంచ్ వడిజే మల్లయ్య
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

---

రాజన్నసిరిసిల్ల జిల్లా అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, ప్రజలకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జనంసాక్షి దినపత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి,పాత్రికేయులకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభినందనలతో..
విశ్వకేష్

---

యావత్ ప్రజానీకానికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు 78

కస్తూరి నరేందర్ ముదిరాజ్
చైర్మన్, మణికొండ మున్సిపాలిటీ

కొండకల్ల రామకృష్ణారెడ్డి
మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

---



రాజన్నసిరిసిల్ల జిల్లా అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, ప్రజలకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జనంసాక్షి దినపత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి,పాత్రికేయులకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

వ్యవసాయ రైతులకు,ప్రజలకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గుంటక నరసింహారావు
వ్యవసాయాధికారి, వాజేడు మండలం, ములుగు జిల్లా

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధి హామీ కూలీలకు,రైతులకు, ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,
పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఉపాధి హామీ అధికారులు & ఫీల్డ్ అసిస్టెంట్లు,వెంకటాపూర్

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం..
డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం..
ప్రజలకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జక్కుల సతీష్
ఎస్సై, వెంకటాపూర్

---

జనం మెచ్చిన పత్రిక జనంసాక్షి దినపత్రికకు, పాఠకులకు, ప్రకటనకర్తలకు, సిబ్బందికి, యాజమాన్యానికి
14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

దేశెట్టి పాటిల్

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గుర్రం కృష్ణప్రసాద్
ఎస్.ఐ, పేరూరు,వాజేడు మండలం, జిల్లా: ములుగు

---

ప్రజలకు, అధికారులకు, పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి
14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఇర్ఫాన్

---

ప్రజలకు, అధికారులకు పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి
14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

JOSEPH STARLIN
ZAHEERABAD, SANGAREDDY DIST

---

ప్రజలకు, అధికారులకు పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి
14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

QHIZER YAFAI
DIRECTOR TRIDENT SUGARS LIMITED
ZAHEERABAD, SANGAREDDY DIST

---

SANROHI HOSPITAL
24X7 EMERGENCY | CT SCAN
| X-RAY | LAB & PHARMACY

ప్రజలకు, అధికారులకు పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి
14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

వ్యవసాయ రైతులకు,ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
'జనంసాక్షి' దినపత్రికకు,
పాత్రికేయులకు,పాఠకులకు,ప్రకటనకర్తలకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వ్యవసాయశాఖ & వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు,వెంకటాపూర్

---

14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గుండు రవి

---

14వ వార్షికోత్సవ
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గొల్లపల్లి సంతోష్

---

స్వాగతం – సుస్వాగతం
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గొట్టెముక్కల రామనాథం

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్ ఆగస్టు14(జనంసాక్షి):** గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కోడంగల్ మండలం చిట్ల పల్లి గ్రామ పంచాయతి భవనం, టేకుల కోడ్, హుసిన్ పూర్ గ్రామా పంచాయతి భవనాలను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ప్రారంబోత్సవం చేశారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాతీలపై ప్రత్యేక దృష్టి సారించి 20 లక్షల అంచనా వ్యయం తో గ్రామ పంచాయతి భవనాలు నిర్మాణం చేసి ప్రారంభించుకున్నా మని అన్నారు. గ్రామాలలో గ్రామ పంచాయతి భవనాలు



గ్రామాలకు పట్టు కొమ్మలని, గ్రామ ప్రజలకు ఏ సమస్య ఎదురైనా గ్రామ పంచాయతి భవనాలలో పరిష్కరించుకోవచ్చని, గ్రామ ప్రజలందరు గ్రామ పంచాయతి భవనాలను సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం కోడంగల్ మున్సిపల్ పరిదిలో బాలాజీ నగర్ లో మండల ప్రజా పరిషత్ ఉన్నత పాటశాల భవన నిర్మాణం కోసము ఎస్‌డిఎఫ్ ఫండ్ నుండి 70 లక్షల అంచనా వ్యయం తో భవన నిర్మాణము కై శంఖుస్థాపన స్టాపన చేశారు. కొడంగల్ మున్సిపాలిటీపరిది లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎంపి డిఓ ఉష శ్రీ, ఆంజనేయులు, ఇంచార్జి ప్రదానోపాద్యాయులు మురళిదర్, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం





- సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ సత్య కల్లూరి
- జాతీయ జెండాతో సాయి సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

**దమ్మాయిగూడ ఆగస్టు 14 (జనంసాక్షి)** 78వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మాయిగూడలోని సాయి సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు సిద్ధార్థ నగర్ నుండి దమ్మాయిగూడ చౌరస్తా మీదుగా పద్మశాలి టౌన్ షిప్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మనమంతా భారతీయులమని, జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ సత్య కల్లూరి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కష్ట ఫలితమే స్వాతంత్రమని, దేశవ్యాప్తంగా ప్రజలందరూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, సంహిత, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశభక్తి పెంపొందించాలి

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాల్సిందే.
### రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోక్క నరసింహారెడ్డి

**శంషాబాద్, ఆగష్టు 14 (జనంసాక్షి)** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో అరుఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన దేశ విభజన గాయాల స్మారక దినోత్సవంలో, నాడు ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ప్రజలలో జాతీయవాదం పెంపొందించడానికి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి. చిన్న వయసు నుండి విద్యార్థులలో జాతీయవాదాన్ని పెంపొందించాలి, దేశభక్తి ఐక్యతని కొనసాగించాలన్నారు. దేశాన్ని



ప్రేమించి దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బుక్క వేణుగోపాల్, డాక్టర్ ప్రేమ్ రాజ్, కార్యదర్శి వై. శ్రీధర్, కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యదేశ్, శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, నాన్న వాళ్ళ కుమార్ యాదవ్, మండల బీజేవైఎం అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, దేవేందర్, వంశీ యాదవ్, మాజీ సర్పంచ్ సిద్దులు, మొండె కుమార్ యాదవ్, నగేష్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 14(జనం సాక్షి )** వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి వారం వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీ నిర్వహించి, త్రాగునీటి వసతి, విద్యార్థులకు అందుతున్న ఆహారం, మరుగుదొడ్ల సదుపాయానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కాచిన నీటిని విద్యార్థులకు అందించాలని, విద్యార్థిని, విద్యార్థులకు సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. తరచూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వసతి గృహాలలో ఉండి చదువుకుంటున్న విద్యార్థిని,విద్యార్థులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహాలలో మర్మమతులు చేయించాల్సిన కిటికీలు, డోర్లు, విద్యుత్ సరఫరా వంటి వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే చేపట్టాలని, సమస్యలు ఉన్నట్లయితే పంచాయతీ సెక్రెటరీలు, లోకల్ బాడీస్ వారి సహకారంతో చేయించాలని తెలిపారు. వసతి గృహాల వార్డెన్లతో ప్రతి వారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమస్యల గురించి ఆరా తీసి పరిష్కరించేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని సూచించారు. వసతి గృహాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధం చేపట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రామరావ్, రామేశ్వరి దేవి, నవీన్ కుమార్ రెడ్డి, సీపీఓ సౌమ్య, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో సావిత్రి పట్నాలకు భారత్ సేవా రత్న అవార్డు ప్రధానం



**ఎల్బీనగర్, ఆగష్టు 14, (జనం సాక్షి):** అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అలాంటి పుణ్యకరమైన కార్యాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని ప్రతి పవిత్ర రోజులలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిచే అన్నపూర్ణమ్మ పిలువబడుతున్న సావిత్రికి ఆర్టీసీ క్రాస్ రోడ్.. సిటీ కల్చరల్ సెంటర్‌లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా మనం ఫౌండేషన్ అధ్యక్షులు కడపగండ్ల చక్రవర్తి చేతుల మీదుగా భారత్ సేవారత్న అవార్డు జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని ఇచ్చి సావిత్రి పట్నాలను గజమాలతో సన్మానించారు. ఎంతోమంది అనాధలకు ఆకలితో ఉన్న పిల్లలకు నిత్య అన్నదానంగా ఎప్పుడు ఆహారాన్ని అందిస్తూ వాళ్ల కడుపు నింపుతున్నటువంటి మాతృమూర్తి పట్నాల సావిత్రి పిల్లలకు కావలసిన అవసరాలను సరైన సమయంలో అందించి ఎంతో సహకారంగా ఎప్పటికప్పుడు వాళ్లు మంచి చెడు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతో ప్రేమని అభిమానాన్ని ఇష్టాన్ని పేద పిల్లల మీద చూపుతు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖ సమాజ సేవకురాలు పట్నాల సావిత్రి.. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ సమాజంలోని ప్రతి రంగంలో నిత్యం అనేక మంది నిస్వార్థమైన సేవలు అందిస్తూనే ఉన్నారు. అలాంటి వారిని గుర్తించి భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలురంగాల ప్రముఖులను ఘనంగా సత్కరించు కోవాలనీ మనం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యంగా అన్ని రంగాలలో రాణిస్తున్న ప్రముఖులకు సేవాతత్పరులకు అవార్డులను అందజేయడం జరుగుతుంది. అందులో భాగంగా ప్రముఖ సంఘ సేవకురాలు పట్నాల సావిత్రికి అవార్డును ప్రదానం చేయడం జరిగింది. అవార్డులను ప్రశంసా పత్రాలను అందుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# జ్వరాల నియంత్రణకు చర్యలు

- ఇంటింటా సర్వే నిర్వహించాలి
- రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారి

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగష్టు 14 (జనం సాక్షి)** గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, నీటి నిల్వలు లేకుండా, జ్వరాలు రాకుండా గట్టి నియంత్రణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి జిల్లాకలెక్టర్‌లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జ్వరాలు, స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాలపై రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ..చికెన్ గున్యా, డెంగ్యూ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్‌లను నిరంతరం సందర్శించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీరు, నాణ్యమైన భోజనం అందుతున్నాయా, లేదా అన్నది పర్యవేక్షించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు



తీసుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్వచ్ఛదనం..పచ్చదనంపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, విరివిగా మొక్కలు నాటాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- మెను ప్రకారం భోజనం అందించాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు అగష్టు 14(జనంసాక్షి)** సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ, ఎంఆర్‌ఓలతో పాటు సాంఘీక, సంక్షేమ (ఎస్సీ, ఎస్టీ, బీసీ) వసతి గృహాల వార్డెన్ లతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్‌ల ద్వారా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత శాతంపై ఆరాతీశారు. దీనితో పాటు ప్రతి హాస్టల్ లో మెను ప్రకారం భోజనం అందించాలని



సూచించారు.హాస్టల్ గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా వార్డెన్లు విధిగా గదులను తనిఖీ చేయాలని, అపరిశుభ్రమైన వాతావరణం వల్ల విద్యార్దులు వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎవ్వరు కూడా నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు.ప్రతి ఉద్యోగి కూడా ఇష్టంతో పని చేయాలని, విద్యార్థులకు మంచి జరిగిన, చెడు జరిగిన ఆ బాధ్యత వార్డెన్లదేనని తెలిపారు.రాత్రి సమయాల్లో విద్యార్థులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు, సలహాలు వార్డెన్లు కు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

# సంబరాలు వెనుక త్యాగం..జాతి ఉచ కోతలు

### ఎంపీ ఈటల రాజేందర్

**ఎల్బీ నగర్ ఆగస్ట్ 14(జనం సాక్షి)** ఎల్‌బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్‌లో ఉన్న ఏం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “దేశ విభజన గాయాల” ‘స్మారక దినం’ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జిల్లా అధ్యక్షులు సామరంగారెడ్డి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మనము ప్రతి గణతంత్ర, స్వతంత్ర దినోత్సవం రోజున మువ్వన్నెల జెండా ఎగురవేసి జరుపుకుంటున్న సంబరాల వెనుక ఎంతో విషాదం ఉంది అని తెలుపుకుంటూ, ఎంతో మంది త్యాగాలు కూడా ఉన్నాయన్నారు. తెగిపడిన నరకంఠాలు ఉన్నాయి, లక్షలాది మంది భరతమాత ముద్దుబిడ్డలు జైల్లో ఉన్నారు, ఉరికంబాలు ఎక్కారు, దేశ విభజన సమయంలో మన జాతి ఊచకోతకు గురైంది. పంజాబ్‌కి శవాల గుట్టలతో రైళ్ళు వచ్చాయి వాటిని తలుచుకుంటే దుఃఖం వస్తుంది. మనుషులు అంత నీచంగా



ఉంటారా అనిపిస్తుంది. మోడీ బలహీనపడితే మన దేశం బలహీన పడుతుందని ప్రజలంతా భావిస్తున్నారు. ఎన్నికల తర్వాత చాలామంది ఇంకా బలం ఇవ్వాల్సి ఉండే అని బాధపడుతున్నారు. ప్రపంచంలో భారత దేశానికి గొప్ప స్థానం తీసుకొచ్చిన వ్యక్తి మోదీ దానిని కొనసాగించాల్సిన అవసరం మనందరికీ ఉందని అన్నారు. ప్రపంచంలో ప్రశాంతంగా ఉన్న దేశం భారతదేశం ఒకటే. ఇరాక్ ఇరాన్ సిరియా పాకిస్తాన్లో జరుగుతున్న రక్తపాతాన్ని చూస్తున్నాం. ఉన్మాదానికి విచక్షణ ఉండదు అమాయకులను కూడా బలి తీసుకుంటుంది అని ఈటల అన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్క జాతి వారిని సమానంగా చూస్తున్నారు. అందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యులను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అదేవిధంగా స్వతంత్ర వేడుకలంటే సంబరాలు మాత్రమే కాదు జరిగిన గాయం అని కూడా గుర్తు చేసుకుంటూ నిజం నిరంకుశత్వాన్ని మర్చిపోలేం కాబట్టి ఇతరానికి కూడా మన భారతదేశ పూర్వీకుల త్యాగాలను తెలియపరచారు .ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లుబద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మొద్దు లచ్చి రెడ్డి రంగా నర్సింహా గుప్తా నవజీవనరెడ్డి పవన్ అరుణ సురేందర్ యాదవ్ సీనియర్ నాయకులు,వివిధ మోర్చా లా నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఏర్పాటు చేయాలి



### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎంపీ డీకే అరుణ బుధవారం జిల్లా కేంద్రంలోని తన ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలకు 78 వ స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 77 ఏళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా బీజేపీ కేంద్ర కమిటి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్‌లోని తమ ఇంటిపై జాతీయ జెండాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15 సందర్భంగా ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఏర్పాటు చేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని కోరారు.

# 1141 సర్వే నెంబర్‌లో సర్వేకు అధికారుల సిద్ధం

### హద్దులను గుర్తించిన అధికారులు

**జోగిపేట, ఆగస్టు 14(జనం సాక్షి):** అందోల్ నుంచి సంగుపేట శివారు వరకు ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన 1141 సర్వే నెంబర్ కు సంబంధించి ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసినట్లు ఆరోపణలు రావడంతో బుధవారం అందోల్ తహసిల్దార్ నజీమ్, డిప్యూటీ తహసిల్దార్ మధుకర్ రెడ్డితో కలిసి డివిజన్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ 1141 సర్వే నెంబర్‌కు సంబంధించిన ప్రభుత్వ భూమిలో సర్వే చేసేందుకు మార్కింగ్ చేశారు. తిరిగి మళ్లీ ఈనెల 16న 1141లో సర్వే చేపడతామని డివిజన్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని ఈ సర్వే ద్వారా గుర్తించి దాని స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ భూమి చుట్టూ కట్టుదిడ్డమైన ఫెన్సింగ్ వేస్తామని అన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఈయన వెంట అందోల్ సర్వేర్ మురళీధర్ ఉన్నారు.

జనం మెచ్చిన పత్రిక జనంసాక్షి దినపత్రికకు,
పాఠకులకు, ప్రకటనకర్తలకు, సిబ్బందికి, యాజమాన్యానికి

# 14వ వార్షికోత్సవ
# 78 స్వాతంత్ర్య దినోత్సవ
# శుభాకాంక్షలు

GHMC
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

## అక్రమ నిర్మాణాలను నిలిపేద్దాం.. అనుమతులు పొంది భవనాలు నిర్మించి విశ్వనగర అభివృద్ధికి తోడ్పడుదాం...

**ఉపేందర్‌రెడ్డి**
జోనల్ కమిషనర్
శేరిలింగంపల్లి

**వంశీకృష్ణ**
సర్కిల్ -21 డిప్యూటీ కమిషనర్

**మల్లికార్జున్**
సిటీ ప్లానర్ - శేరిలింగంపల్లి జోనల్

సర్కిల్ -21 చైన్‌మెన్‌లు : ఐలయ్య యాదవ్, గడ్డం శ్రీనివాస్, కుమారస్వామి

**ఉపేందర్‌రెడ్డి**
జోనల్ కమిషనర్
శేరిలింగంపల్లి

**రజినికాంత్‌రెడ్డి**
సర్కిల్ -20 డిప్యూటీ కమిషనర్

**మల్లికార్జున్**
సిటీ ప్లానర్- శేరిలింగంపల్లి జోనల్

**మెహర**
సర్కిల్ -20 ఏ.సి.పి

సర్కిల్ -20 టి.పి.ఎస్ : రమేష్, చైన్‌మెన్‌లు : లక్ష్మినారాయణ, జావెద్, శ్రీనివాస్



# శేరిలింగంపల్లి, చందానగర్
# సర్కిల్ 20, 21 టౌన్ ప్లానింగ్ విభాగం



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370